www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -71 మంగళవారం 10 జూన్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## టీపీసీసీ కొత్త కమిటీ

# వచ్చేసింది

### నూతన కార్యవర్గాన్ని ప్రకటించిన ఏఐసీసీ



**కమిటీలో 27 మంది ఉపాధ్యక్షులు, 69 మంది ప్రధాన కార్యదర్శులు**

**ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని, వంశీకృష్ణకు ఉపాధ్యక్ష పదవులు**

**ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, బసవరాజు సారయ్య కూడా వైస్ ప్రెసిడెంట్లు**

**ఎమ్మెల్యేలు వేడ్మ బొజ్జు, పర్ణికారెడ్డి, మట్టా రాఘమయికి ప్రధాన కార్యదర్శి పోస్టులు**

హైదరాబాద్:**జూన్9 ప్రజావినికిడి:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) నూతన కార్యవర్గాన్ని ఏఐసీసీ సోమవారం ప్రకటించింది. ఈ మేరకు ఢిల్లీ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. నూతన కమిటీలో పలువురు సీనియర్లు, యువ నాయకులతో పాటు ప్రస్తుత ప్రజాప్రతినిధులకు కూడా కీలక బాధ్యతలు అప్పగించారు.కొత్తగా ఏర్పాటు చేసిన ఈ టీపీసీసీ కార్యవర్గంలో మొత్తం 27 మందిని ఉపాధ్యక్షులుగా నియమించినట్లు ఏఐసీసీ తన ప్రకటనలో స్పష్టం చేసింది. వీరిలో పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) రఘువీర్‌రెడ్డి, శాసనసభ్యులు (ఎమ్మెల్యేలు) నాయిని రాజేందర్‌రెడ్డి, వి. వంశీ కృష్ణ ఉన్నారు. అదేవిధంగా, శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీలు) బల్మూరి వెంకట్‌తో పాటు సీనియర్ నేత, మాజీ మంత్రి బసవరాజు సారయ్య కూడా ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు.టీపీసీసీ కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో మరింత విస్తృతం చేసేందుకు 69 మందిని ప్రధాన కార్యదర్శులుగా కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఈ జాబితాలో కూడా పలువురు శాసనసభ్యులకు ప్రాధాన్యత ఇచ్చింది. ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన వారిలో ఎమ్మెల్యేలు వేడ్మ బొజ్జు, పర్ణికారెడ్డి, మట్టా రాఘమయి తదితరులు ఉన్నారు.

## సీడబ్ల్యూసీ వల్లే

# డిజైన్ మార్పు

### కాళేశ్వరంపై 40 నిమిషాల పాటు హరీశ్ రావు విచారణ.

**కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరైన మాజీ మంత్రి హరీశ్**

**సుమారు 40 నిమిషాల పాటు ప్రశ్నించిన జస్టిస్ పీసీ ఘోష్**

**ప్రాజెక్టు రీడిజైన్‌కు గల కారణాలను వివరించిన హరీశ్**

**తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేకపోవడం,**

**మహారాష్ట్ర అభ్యంతరాలే ప్రధాన కారణాలని వెల్లడి**



2లో.



2లో.

## తెలంగాణలో భారీగా పెరిగిన బస్ పాస్ ధరలు..

**సాధారణ ప్రయాణికులతో పాటు విద్యార్థుల బస్ పాస్ ధరలు పెంపు**

**ఆర్డీనరీ బస్ పాస్ ధర రూ. 1,400కు పెంపు**

**మెట్రో బస్సు ధరలు రూ. 300 నుంచి రూ.350 వరకు పెంపు**

## మహిళలకు రూ. 182 కోట్ల విలువైన

# జీరో టికెట్లు జారీ

**మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి రూ. 6,088 కోట్లు చెల్లించిన ప్రభుత్వం**

**సూర్యాపేట ఆర్టీసీ డిపోలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి**



సూర్యాపేట ఆర్టీసీ డిపోలో కొత్తగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రిక్ బస్సులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు.

సూర్యాపేట**జూన్9 ప్రజావినికిడి:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం విజయవంతంగా కొనసాగుతోందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు రూ. 182 కోట్ల విలువైన జీరో టికెట్లను జారీ చేసినట్లు ఆయన వెల్లడించారు. సోమవారం సూర్యాపేట ఆర్టీసీ డిపోలో కొత్తగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రిక్ బస్సులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భట్టి విక్రమార్క ప్రసంగించారు. **మిగతాది 2లో...**

## ఫోన్ ట్యాపింగ్ కేసు..

### సిట్ విచారణకు హాజరైన ప్రభాకర్ రావు

- అమెరికా నుంచి హైదరాబాద్ తిరిగొచ్చిన ప్రభాకర్ రావు
- సిట్ విచారణకు హాజరు
- ఈ కేసులో ఏ1గా ఉన్న ప్రభాకర్ రావు
- సుప్రీంకోర్టు ఆదేశాలతో దర్యాప్తునకు సహకారం
- బీఆర్‌ఎస్ హయాంలో ట్యాపింగ్‌పై ప్రధాన ఆరోపణలు



2లో.

# చెలరేగిన మావోయిస్టులు

### మందుపాతర పేల్చి ఎఎస్పీ హతం -ఛత్తీస్‌ఘడ్ సుక్మా జిల్లాలో ఘటన



రాయ్‌పూర్,**జూన్9 ప్రజావినికిడి:** వరుస ఎన్‌కౌంటర్లతో మావోలు తుడిచిపెట్టుకు పోయారని భావిస్తున్న తరుణంలో వారు విరుచుకు పడ్డారు. మందుపాతరలతో మరోమారు అలసజడి సృష్టించారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి ఒడిగట్టారు. **మిగతాది 2లో...**

## రైతుల ఖాతాల్లో

# రూ.15వేల కోట్లు

**ధాన్యం కొనుగోలు సొమ్ము జమ**

**బిఆర్‌ఎస్‌పాలనతో పోల్చితే రూ.9,139కోట్లు అధికం**

**2023తోపోల్చితే 13లక్షల మెట్రిక్ టన్నులు ఎక్కువ**

**8,378 కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరణ**

**మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



హైదరాబాద్:**జూన్9 ప్రజావినికిడి:** రాష్ట్రంలో యాసంగి సీజన్‌లో ధాన్యం దిగుబడి సంచలన రికార్డు నమోదు చేసుకుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బి.ఆర్.ఎస్ పాలనతో పోల్చుకుంటే సరిగ్గా జూన్ 8 నాటికి అధికంగా 13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభు త్వం కొనుగోలు చేసిందని ఆయన వెల్లడించా రు. సోమవారం ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై సంబందిత అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. బి.ఆర్.ఎస్ పాలన చివరి రోజుల్లో సరిగ్గా జూన్ 8 నాటికి ఆనాటి ప్రభుత్వం 59 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చే యగా, రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అదే జూన్ 8 నాటికి 72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిందని మంత్రి ఉత్తమ్ వివరించారు. **మిగతాది 2లో...**

# పథకం ప్రకారమే ఆయన లొంగిపోయారు

### : ఫోన్ ట్యాపింగ్ కేసుపై బండి సంజయ్

**అమెరికాలో కేసీఆర్ కుటుంబంతో చర్చల తర్వాతే లొంగిపోయారని ఆరోపణ**

**సిట్ విచారణలో ప్రభాకర్‌రావు ఇచ్చిన వాంగ్మూలాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్**



హైదరాబాద్:**జూన్9 ప్రజావినికిడి:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు లొంగిపోవడం వెనుక పెద్ద వ్యూహమే ఉందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. ప్రభాకర్‌రావు ఒక పథకం ప్రకారమే లొంగిపోయారని ఆయన సోమవారం వ్యాఖ్యానించారు. సిట్ విచారణలో ప్రభాకర్‌రావు ఇచ్చిన వాంగ్మూలాన్ని తక్షణమే ప్రజల ముందు ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు.అమెరికాలో కేసీఆర్ కుటుంబ సభ్యులతో ప్రభాకర్‌రావుకు కౌన్సిలింగ్ పూర్తయిన తర్వాతే ఆయన లొంగిపోయారని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల ఫోన్లను ట్యాప్ చేశారని తీవ్రస్థాయిలో విమర్శించారు. "జడ్జిల ఫోన్లు కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్‌రావు. **మిగతాది 2లో...**

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# చెలరేగిన మావోయిస్టులు

## మందుపాతర పేల్చి ఏఎస్పీ హతం -ఛత్తీస్‌ఘడ్ సుక్మా జిల్లాలో ఘటన

(మొదటి పేజీ తరువాయి)
దోండ్రా సమీపంలో పోలీసు వాహనాన్ని ఐఈడీతో పేల్చేశారు. ఈ ఘటనలో అదనపు ఎస్పీ ఆకాశ్ రావు గిరిపుంజే మృతి చెందారు. డీఎస్పీ, సీఐ సహా పలువురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను దగ్గర్లోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సమాచారం అందుకున్న అదనపు బలగాలు సంఘటనా స్థలికి చేరుకున్నాయి. మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. జూన్ 10వ తేదీన మావోయిస్టులు బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసు బలగాలు అప్రమత్తంగా ఉన్నాయి. ఆదివారం మావోలు చిక్వార్ గూడ వద్ద పొక్లెయిన్‌ను దహనం చేశారు. దీంతో ఆ ప్రదేశానికి వెళ్లేందుకు.. కాంటా-ఎరబోరా మార్గంలో ఏఎస్పీ ఆకాశ్‌రావ్, మిగిలిన సిబ్బందితో కలిసి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు ప్రెజర్ ఐఈడీని పేల్చారు. దీంతో ఏఎస్పీ తీవ్రంగా గాయపడటంతో.. సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడే ఆయన తుదిశ్వాస విడిచారు.



గాయపడిన వారికి కొంటా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ దాడిపై ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ- సీఎం విజయ్ శర్మ దిగ్భ్రాం÷-రతిని వ్యక్తంచేశారు. ఆకాశ్‌రావ్ మృతికి సంతాపం తెలిపారు. ఆయన యోధుడని కొనియాడారు. ఆయన మృతి విషాద క్షణమన్నారు. మావోయిస్టు పార్టీ అగ్ర నేత మాడ్వి హిడ్మా సొంత గ్రామం పూవర్తి గ్రామ పటేల్ రామయ్యను శనివారం రాత్రి ఘోరంగా హత్య చేశారు. మావోయిస్టులే ఈ ఘాతుకానికి పాల్పడ్డట్లు- తెలుస్తోంది. దాదాపు 15 మంది పదునైన ఆయుధాలతో అతనిపై దాడి చేసి పొడిచి చంపారు. అతడు పోలీస్ ఇన్ఫార్మర్ అనే అనుమానంతోనే ఈ ఘాతుకానికి ఒడికట్టినట్లు తెలుస్తోంది. బస్తర్ డివిజన్‌లోని బస్తర్, బీజాపూర్, దంతెవాడ, కాంకేర్, కొండగావ్, నారాయణ్‌పూర్, సుక్మా జిల్లాల్లో మావోయిస్టుల కార్యకలాపాలను కట్టడి చేయగలిగితే దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని అణిచివేయొచ్చుననే లక్ష్యంతో భద్రతా బలగాలు ఇక్కడ ఆపరేషన్లు మొదలుపెట్టాయి. ఛత్తీస్‌గఢ్‌లో 2023లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల్లో 90 శాతం ఈ డివిజన్‌లోనే జరిగాయి. బస్తర్‌పై 'గురి'పెట్టిన బలగాలు మావోయిస్టుల అణిచివేతలో దూకుడు ప్రదర్శిస్తున్నాయి. మరోవైపు ఇంద్రావతి టైగర్ రిజర్వ్‌లో భద్రతా దళాలు నిర్వహించిన ఆపరేషన్‌లో భారీ విజయాలు సాధించాయి. గుండెకోట గ్రామం వద్ద మావోల ప్రధాన కార్యదర్శి బసవరాజు, ఇంద్రావతి -టైగర్ రిజర్వ్‌లో పార్టీ కేంద్ర కమిటీ- సభ్యుడు సుధాకర్ సహా పలువురిని నేల కూల్చాయి.

------------

# సీడబ్ల్యూసీ వల్లే డిజైన్ మార్పు

హైదరాబాద్**జూన్9 ప్రజావినికిడి:**
అభ్యంతరాలే కారణమని హరీశ్ రావు కమిషన్‌కు తెలిపారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత తక్కువగా ఉందని, ఈ విషయాన్ని సీడబ్ల్యూసీ రెండు వేర్వేరు లేఖల ద్వారా తెలిపిందని, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించిందని ఆయన అన్నారు. ఈ లేఖలను కూడా కమిషన్‌కు సమర్పించినట్లు చెప్పారు.

"తమ్మిడిహట్టి వద్దే బ్యారేజీ నిర్మించడానికి అన్ని ప్రయత్నాలు చేశాం. అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కూడా కోరాం. కానీ, ఏకపక్షంగా పనులు మొదలుపెడితే ఖర్చు వృథా అవుతుందని వారు చెప్పారు" అని హరీశ్‌రావు వివరించారు. అనంతరం మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా నాటి సీఎం ఫడ్నవీస్‌ను కలిసి తమ్మిడిహట్టి వద్ద అనుమతి ఇవ్వాలని, ఎంత నష్టపరిహారమైనా చెల్లిస్తామని కోరినట్లు తెలిపారు. "ఏడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం (మహారాష్ట్ర, కేంద్రం, తెలంగాణలో) తమ్మిడిహట్టి ఒప్పందం కుదర్చడంలో విఫలమైంది. అలాంటిది మేమెలా



ఒప్పుకుంటామని మహారాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారు" అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే వాప్కోస్ సంస్థ ద్వారా సర్వే చేయించిన తర్వాత ప్రాజెక్టు స్థలాన్ని మార్చాల్సి వచ్చిందని కమిషన్‌కు స్పష్టం చేశారు.

**బ్యారేజీల నిర్మాణం, నిధుల సమీకరణపై వివరణ**
మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం గురించి జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించగా, అన్ని ఆనకట్టల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం ఉందని హరీశ్ రావు తెలిపారు. ఇంజినీర్ల సూచన మేరకే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల డిజైన్‌లో మార్పులు జరిగాయని, గతంలోనూ కొన్ని ప్రాజెక్టుల విషయంలో ఇలాంటి స్థల మార్పులు జరిగాయని ఆయన గుర్తు చేశారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీటిని తరలించవద్దని విశ్రాంత ఇంజినీర్లు సూచించడంతో, వారి సలహా మేరకే స్థలం మార్చినట్లు వివరించారు.

ప్రాజెక్టుకు అవసరమైన నిధుల సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశామని, దీనికి కూడా మంత్రివర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీ ఉన్నాయని హరీశ్ రావు కమిషన్‌కు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు చెప్పారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా, ప్రాజెక్టుల్లో నీటి నిల్వ అనేది పూర్తిగా ఇంజినీర్లు చూసుకునే సాంకేతిక అంశమని, ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్ రావు వివరించారు. విచారణ అనంతరం హరీశ్ రావు మాట్లాడుతూ, "కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించాను. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. వాస్తవాలను వివరించాను" అని అన్నారు.

## 'కాళేశ్వరం' మరో దేశంలో నిర్మించి ఉంటే

# చరిత్రలో నిలచిపోయేది: కేటీఆర్

హైదరాబాద్:**జూన్9 ప్రజావినికిడి:**
కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశమైంది. ఈ ప్రాజెక్టు ప్రయోజనాలు ప్రజలకు తెలుసని, కేవలం కేసీఆర్‌ను అప్రతిష్ఠపాలు చేయడమే లక్ష్యంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పనిచేస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కాళేశ్వరం అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ ఎదుట సోమవారం మాజీ మంత్రి హరీశ్‌రావు విచారణకు హాజరయ్యారు. ఈ పరిణామాల నేపథ్యంలో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టుపై తమ ప్రభుత్వ వైఖరిని, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఒకవేళ మరో దేశంలో నిర్మించి ఉంటే, అది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేదని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. కానీ మన దేశంలో కాంగ్రెస్, బీజేపీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం దీనిని



ఒక పావుగా మార్చుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రాజెక్టు నిర్మాణం అనేది ఏ ఒక్క వ్యక్తి తీసుకున్న నిర్ణయం కాదు. మంత్రివర్గ ఆమోదంతోనే నిర్మాణం చేపట్టాం. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రభుత్వ విధానపరమైన నిర్ణయం. దీనిని ఆచరణలో పెట్టే బాధ్యత అధికారులు, ప్రభుత్వ యంత్రాంగంపై ఉంటుంది" అని కేటీఆర్ వివరించారు.

ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. కాళేశ్వరం విషయంలో దాచిపెట్టాల్సింది ఏమీ లేదని, అయినప్పటికీ అసత్య ఆరోపణలు చేస్తూ నోటీసులతో వేధిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కమిషన్ ముందు మాజీ మంత్రి హరీశ్ రావు అన్ని అంశాలను కూలంకషంగా వివరించారని, ఇక కేసీఆర్ కొత్తగా చెప్పడానికి ఏమీ ఉండదని కేటీఆర్ తెలిపారు.

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో విధ్వంసకర కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నడుస్తోందని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసే దిశగా అడుగులు వేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ తాటాకు చప్పుళ్లకు బీఆర్ఎస్‌లో ఎవరూ భయపడరని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేవలం మీడియా మేనేజ్‌మెంట్ ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ దృష్టిలో పడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు..

# సిట్ విచారణకు హాజరైన ప్రభాకర్ రావు

హైదరాబాద్:**జూన్9 ప్రజావినికిడి:**
తెలంగాణలో తీవ్ర సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్ర ప్రత్యేక ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) మాజీ చీఫ్ టి. ప్రభాకర్ రావు సిట్ విచారణకు హాజరయ్యారు. నిన్న హైదరాబాద్‌కు తిరిగొచ్చిన ఆయన ఈరోజు సిట్ ముందు విచారణకు హాజరయ్యారు. దర్యాప్తునకు సహకరించాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో నెలల తరబడి అమెరికాలో ఉన్న ఆయన నిన్న నగరానికి చేరుకున్నారు.

ఆదివారం రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగిన ప్రభాకర్ రావు, భారత్‌కు వచ్చిన మూడు రోజుల్లోగా అధికారుల ముందు హాజరుకావాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆయనపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని పోలీసులను అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. దీంతో ఆయన సిట్ విచారణకు మార్గం సుగమమైంది. ఇక, ఈ కేసులో ఏ1గా ఉన్న ఆయన నుంచి కీలక సమాచారం రాబట్టాలని సిట్ అధికారులు భావిస్తున్నారు. ఫోన్‌ట్యాపింగ్ కేసులో ఇప్పటికే రాధకిషన్ రావు, ప్రణీత్‌రావు, తిరుపతన్న, భుజంగరావులను సిట్ అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వీరు ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రభాకర్‌రావును ప్రశ్నించనున్నారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి ప్రభాకర్ రావుపై ఎఫ్ఐఆర్ నమోదైనప్పటి నుంచి ఆయన అమెరికాలోనే ఉంటున్నారు. ఈ క్రమంలో భారత అధికారులు ఆయన పాస్‌పోర్ట్‌ను రద్దు చేయడంతో పాటు రెడ్ కార్నర్ నోటీసు కూడా జారీ చేశారు. ఏడాదికి పైగా విచారణకు సహకరించకుండా తప్పించుకు తిరుగుతున్నందున, నాంపల్లి క్రిమినల్ కోర్టు ఇటీవలే ఆయన్ను పరారీలో ఉన్న వ్యక్తిగా ప్రకటించింది. స్వదేశానికి తిరిగి వచ్చేందుకు ప్రయాణ పత్రం కోసం భారత రాయబార కార్యాలయం నుంచి ప్రత్యేక అనుమతి తీసుకోవాల్సి వచ్చిందని ఆయన తరఫు న్యాయవాది గతంలో కోర్టుకు తెలియజేశారు.

# తెలంగాణలో మహిళలకు రూ. 182 కోట్ల విలువైన జీరో టికెట్లు జారీ

(మొదటి పేజీ తరువాయి)
మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు అందిస్తున్న ఉచిత ప్రయాణ సేవలకు సంబంధించి కొందరు వ్యక్తం చేసిన ఆందోళనలు అవాస్తవమని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మహిళలు ఉచితంగా ప్రయాణించినప్పటికీ, ఆ మొత్తాన్ని ప్రభుత్వం ఆర్టీసీకి క్రమం తప్పకుండా చెల్లిస్తోందని ఆయన తెలిపారు. ఇప్పటివరకు ఈ పథకం కింద తెలంగాణ ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం రూ. 6,088 కోట్లు చెల్లించిందని వివరించారు. "ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ బస్సులు పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయి. దీనివల్ల సంస్థ ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఎంతగానో దోహదపడుతోంది" అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఉచిత ప్రయాణ పథకంపై వచ్చిన అనుమానాలను నివృత్తి చేస్తూ, ఆర్టీసీకి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

# రైతుల ఖాతాల్లో రూ.15వేల కోట్లు

(మొదటి పేజీ తరువాయి)
వానాకాలం సీజన్ లో రికార్డు స్థాయిలో దిగుబడి అ యిన ధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈసారిఅదనంగా 1,344 ధాన్యంకొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా వ్యవహరించి కొనుగోలు ప్రక్రియను చేపట్టిందని చెప్పారు. 2023 యాసంగి సీజన్‌లో నాటి ప్రభుత్వం 7,034 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి జూన్ 8 నాటికి 59 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే ప్రస్తుత ప్రభుత్వం అదే యాసంగి సీజన్ లో 8,378 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు మంత్రి ఉత్తమ్ వివరించారు. అదే విధంగా ధాన్యం కొనుగోలు చేసిన 12.33 లక్షల మంది రైతాంగానికి ప్రస్తుత ప్రభుత్వం రూ.15,121 కోట్లు చెల్లించిదని తెలిపారు.

# పథకం ప్రకారమే ఆయన లొంగిపోయారు

(మొదటి పేజీ తరువాయి)
ఎవరి ఆదేశాలతో ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిపించారో ప్రజలకు తెలియాలి" అని బండి సంజయ్ అన్నారు. ఫోన్ ట్యాప్ చేసి సేకరించిన సమాచారంతో ఏం చేశారని, ఆ ఆడియోలను ఎవరికి పంపారని ఆయన ప్రశ్నించారు. ట్యాపింగ్ ఆడియోలను అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారో నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు పాలనపై విశ్వాసం సన్నగిల్లుతోందని బండి సంజయ్ విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఒక్క అవినీతి కేసు విచారణ కూడా ముందుకు సాగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావుతో పాటు ఈ వ్యవహారంలో సూత్రధారులందరినీ దోషులుగా తేల్చి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

# తెలంగాణలో భారీగా పెరిగిన బస్ పాస్ ధరలు..

హైదరాబాద్:**జూన్9 ప్రజావినికిడి:**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఆర్టీసీ) ప్రయాణికులకు షాక్ ఇచ్చింది. వివిధ రకాల బస్‌పాస్‌ల ధరలను గణనీయంగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ పెంచిన ఛార్జీలు సోమవారం (జూన్ 9) నుంచే అమల్లోకి వచ్చాయి. సాధారణ ప్రయాణికులతో పాటు విద్యార్థులు వినియోగించే పాస్‌ల ధరలు కూడా పెరిగాయి. సగటున 20 శాతానికి పైగా ఈ పెంపుదల ఉంది.

వివిధ పాస్‌ల పాత, కొత్త ధరలు ఇలా ఉన్నాయి
సాధారణ ప్రయాణికులు ఎక్కువగా వాడే ఆర్డినరీ బస్‌పాస్ ధర ఇప్పటి వరకు రూ. 1,150 ఉండగా, దీన్ని రూ. 1,400 కు పెంచారు.
మెట్రో ఎక్స్‌ప్రెస్ పాస్ ధర రూ. 1,300 నుంచి రూ.1,600 కు పెంచారు.
మెట్రో డీలక్స్ పాస్ ధర రూ. 1,450 నుంచి రూ. 1,800కు పెరిగింది.
గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వినియోగించే ఇతర పాస్‌లు, గ్రీన్ మెట్రో ఏసీ బస్‌పాస్ ధరలను కూడా టీజీఆర్టీసీ సవరించింది. ఈ ఆకస్మిక పెంపుదల నెలవారీ పాస్‌లపై ఆధారపడే వేలాది మంది ప్రయాణికులపై అదనపు భారం మోపనుంది. ముఖ్యంగా ఉద్యోగులు, విద్యార్థులపై ప్రభావం పడనుంది. ఇటీవల హైదరాబాద్ మెట్రో టిక్కెట్ ధరలను కూడా పెంచారు. ఏడేళ్ల తర్వాత తొలిసారి ధరల పెంపును ఎల్ అండ్ టీ మెట్రో రైల్ లిమిటెడ్ మే 17న అమల్లోకి తెచ్చింది. మొదట 20 శాతం టిక్కెట్ ధరలను పెంచిన ఎల్ అండ్ టీ, ఆ తర్వాత 10 శాతం తగ్గించింది.

# ఈ నెల చివరి వారంలో తెలంగాణకు అమిత్ షా

హైదరాబాద్:**జూన్9 ప్రజావినికిడి:**
కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ నెల చివరి వారంలో తెలంగాణలో పర్యటించనున్నారు. నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని అమిత్ షా ప్రారంభించనున్నారు. దీంతో పాటు పసుపుబోర్డు లోగో ఆవిష్కరణలో కూడా పాల్గొంటారని ఆయా వర్గాల సమాచారం. ఇదిలా ఉంటే నిజామాబాద్ నగరంలోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం నెలవారీ అద్దె ప్రాతిపదికన పసుపు బోర్డు కార్యాలయానికి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. కాగా నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్, జాతీయ పసుపు బోర్డు చైర్‌పర్సన్ పల్లె గంగారెడ్డిలుఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను కలిసి పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఇందుకు అంగీకరించిన అమిత్‌షా తప్పకుండా విచ్చేస్తానని హామీ ఇచ్చినట్లు అరవింద్ ఒక ప్రకటనలో తెలిపారు. పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభించే ఖచ్చితమైన తేదీని త్వరలోనే నిర్ణయించి తెలియజేస్తామని అమిత్‌షాకు తెలిపామని చెప్పారు. దేశంలోనే పసుపు బోర్డు నిజామాబాద్‌లో ఏర్పాటు కావడం పసుపు పండించే రైతాంగంలో హర్షం వ్యక్తమవుతోందని తెలిపారు.

# దుర్గం చెరువుపై హైడ్రా నజర్

హైదరాబాద్:**జూన్9 ప్రజావినికిడి:**



: మాధాపూర్‌లో ని వరద ముప్పు ప్రాంతాలను హైడ్రా కమిషన ర్ ఏవి రంగనాథ్ సోమవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నాలాల్లో వరద సాఫీగా సాగుతుం దా . ఎక్కడైనా ఆటంకాలున్నాయా అనే అంశాలను పరిశీలించారు. వర్షం పడితే నీట మునుగుతున్న నెక్టార్ గార్డెన్స్ పరిసరాలలో వర్షపు నీరు నిలవకుండా తీసుకోవాల్సిన చర్యలపై జీహెచ్ ఎంసీ, ఇరిగేషన్, జలమండలి అ ధికారులతో చర్చించారు. దుర్గం చెరువుకు ఎండాకాలంలో కూడా నీటి కొరత వుండదు క నుక.. వర్షాకాలంలో నీటి నిలువల స్థాయిని త గ్గిస్తే వరద పోటెత్తదని అధికారులు సూచించా రు. వర్షం పడితే నడుములోతు నీళ్లు తమ కాలనీలో నిలబడుతున్నాయని స్థానికులు కమిషన ర్‌కు విన్నవించారు. దుర్గం చెరువుకు ఇన్ ఫ్లో , ఔట్‌ఫ్లో ఎంతనే అంశాలను చెరువు చుట్టూ తి రిగి పరిశీలించారు. చెరువులోపలి తూముల ను, గేటులలను తిలకించారు. ఇందులో ఏ గే టు ఎత్తితే ఎంత నీరు వెళ్తుంది.. అనే అంశాల్ను అడిగి తెలుసుకున్నారు. %దుర్గం చెరువులో నీటిమట్టం నిర్ధారణకు ఇరిగేషన్, జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ నిర్ణయించారు. వరద కాలువులను విస్తరించాల్సిన అవసరం ఉన్నా.. వర్షాకాలంలో అయినా కొంతమేర తగ్గిస్తే మాదాపూర్ ప్రాంతంలో వరద ముప్పు తిగ్గించడానికి వీలవుతుందా అనే విషయంపైట్క ఇందులో చర్చించనున్నారు. దుర్గం చెరువు దిగువ భాగంలో ఆక్రమణలతోపాటు.. వరద కాలువుకు ఉన్న ఆటంకాలను కూడా కమిషనర్ పరిశీలించారు. దుర్గం చెరువులో ఇనార్బిట్ మాల్ వైపు మట్టి పోయడంపై విచారించారు. అక్కడ పార్కు చేసిన వాహనాలకు సంబంధించి వాకబు చేశారు. పూర్తి వివరాలు తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. దుర్గం చెరువు వరద కాలువకు ఆటంకం లేకుండా ఎంత మొత్తం నీరు విడుదల చేసినా సాఫీగా మల్కం చెరువుకు చేరేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

# చకిలం రంగారావు సేవలు చిరస్మరణీయమైనవి

## సంతాప సభలో పాల్గొన్న బ్రాహ్మణ సంఘం నాయకులు..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):జూన్ 9,**మాజీ విఆర్ఓ తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చకిలం రంగారావు సేవలు చిరస్మరణీయమైనవని తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణ రావుఅన్నారు.వనస్థలిపురం సాహెబ్ నగర్ లో విప్ర సేవాసమితిలో జరిగిన సంతాప సభలో తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు పోచంపల్లి రమణ రావు పాల్గొని వారు విఆర్ఓ గా ఉన్న రోజుల్లో 21 గ్రామాలకు ఇంచార్జ్ గా పనిచేసే పేద రైతు హరిజన గిరిజనులకు తన రెవెన్యూ సేవలను అందించారని రమణారావు అన్నారు.రాష్ట్ర విఆర్వో సంఘ ఉపాధ్యక్షుడుగా వీఆర్వోల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశారని వారూ చేసిన సేవలను కొనియాడారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవులపల్లి రంగారావు మాట్లాడుతూ మంచికి మారు పేరు రంగన్న అని గ్రామ గ్రామాలలో వారి సేవలు పొందిన వారు చాలామంది ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి లక్ష్మీనరసింహారావు, కానాల శ్యాంసుందర్ రావు,గుడా జయరాం,తీవుల పల్లిశ్యాంసుందర్రావు, విశ్రాంత రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు దేవులపల్లి వెంకటేశ్వరరావు, దేవులపల్లి రాఘవేంద్ర, గాదేజయచంద్రరావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దేవులపల్లి శేష కుమారి,వారి కుటుంబ సభ్యులు సోదరులు చకిల వెంకటేశ్వరరావు, చకిలం సురేందర్ రావు,చకిలం శ్రీనివాసరావు, చెన్నూరి రంగారావు, కసుబ శ్యాంసుందర్రావు.ఊరే ప్రసాదరావు,ఎం మధుసూదన్ రావు మామిడాల సురేష్ మరి ఎంతోమంది చకిలం రంగారావుకు నివాళులు అర్పించారు.

# చురుగ్గా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం..

**లబ్దిదారులే నిర్మాణకర్తలు.. -ఇప్పటి వరకు రూ.99 కోట్లు చెల్లింపులు..**
**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
పేదవాడి సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయని వి పైలట్ గ్రామాల్లో ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసుకొని గృహ ప్రవేశాలకు కూడా సిద్ధమవుతున్నాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.
ఈనెల 2వ తేదీ నుంచి ఈ రోజు వరకు ఈ వారానికి సంబంధించి లబ్దిదారులకు 22.64 కోట్ల రూపాయిలను విడుదల చేసినట్లు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.
ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి గతవారం రోజుల్లో ఇప్పటి వరకు 1549 ఇండ్లు బేస్‌మెంట్, 481ఇండ్లు గోడల నిర్మాణం వరకు మరో 117 ఇండ్లు శ్లాబ్ ల వరకు పూర్తయ్యాయని తెలిపారు.
గత ప్రభుత్వం చేసిన ఆరిక విధ్వంసం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా కూడా పేదవానికి ఇచ్చిన మాట ప్రకారం తల తాకట్టుపెట్టయినా సరే ప్రతి సోమవారం లబ్దిదారులకు నిధులను విడుదల చేసితీరుతామన్నారు.ఒక్క రోజుకూడా ఇందిరమ్మ లబ్దిదారుడు నిధుల కోసం ఎదురు చూడకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాలోనే జమచేస్తాం
రాష్ట్రంలో ఇంతవరకు బేస్మెంట్ పూర్తి అయినవి 9,877, గోడలు పూర్తి అయినవి1839, స్లాబు పూర్తయిన 388 ఇండ్లకు మొత్తం రూ .98.64 కోట్లు విడుదల చేశామన్నారు.
ఇందిరమ్మ గృహాల నిర్మాణంలో ప్రభుత్వ పర్యవేక్షణ మాత్రమే ఉంటుందని నిర్మాణ బాధ్యతలను ప్రభుత్వం చేపట్టడం లేదని లబ్దిదారులు తమ స్థలానికి అనుగుణంగా తమకు ఇష్టమైన రీతిలో 400 చదరపు అడుగులకు తగ్గకుండా,600 చదరపు అడుగులకు మించకుండా నిర్మించుకునే సౌలభ్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో దాదాపు 250 మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ జరుగుతోందని, లబ్దిదారులకు ఇంజనీర్లు నిర్మాణ పనుల్లో తగు సహకారాన్ని అందించాలని, వర్షాకాలంలో ఇబ్బంది పడకుండా లబ్దిదారులను ప్రోత్సహించాలని మంత్రి పొంగులేటి సూచించారు.



# బీసీలు సామాజికంగా ఎదగాలి..

**బీసీ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వు సుధాకర్..**

**కొందుర్గు మండల మహిళా అధ్యక్షురాలు వీరపురం అనిత ఆధ్వర్యంలో వెంకిర్యాల గ్రామంలో మహిళా గ్రామ కమిటీ ఎన్నిక..**

**ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీసీ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్,షాద్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షురాలు బాస వరలక్ష్మి ..**

**ఫరూక్నగర్ మండల అధ్యక్షుడు మేకల వెంకటేష్..**

**ప్రజావినికిడి,(కొందుర్గు):**రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం మహిళ అధ్యక్షురాలు ఈరపురం అనిత గౌడ్ ఆధ్వర్యంలో ఎంకిర్యాల గ్రామంలో మహిళ కమిటీ సమావేశం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి జివ్వ సుధాకర్,షాద్ నగర్ నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు బాస వరలక్ష్మి ఫరూఖ్ నగర్ మండలం అధ్యక్షులు మేకల వెంకటేష్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,బీసీలు విద్య,వైద్య,ఉద్యోగ సామాజిక,రాజకీయ రంగాలలో



ఎదగాలన్నారు రాష్ట్ర జనాభాలో 60 శాతం బీసీలు ఉన్నప్పటికీ బీసీలకు సామాజిక న్యాయం జరగడంలేదని అభిప్రాయం వ్యక్తం చేశారు బీసీల హక్కుల కొరకు ఐకమత్యంగా పోరాడాలన్నారు అందుకే బీసీ సేన గ్రామ గ్రామాన మండల నియోజకవర్గ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి బీసీల బలోపేతానికి కృషి చేస్తుందన్నారు.
అనంతరం మహిళా గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.
వెంకిర్యాల గ్రామ మహిళా గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా చక్కెర యాదమ్మ ముదిరాజ్
ఉపాధ్యక్షురాలుగా వడ్ల కవిత
ప్రధాన కార్యదర్శిగా చాకలి లలిత
కార్యదర్శిగా మాధవి గౌడ్
కోశాధికారిగా కటిక పుష్ప
సహాయ కార్యదర్శిగా సాలె పార్వతమ్మ లను ఎన్ను కొని నియామక పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే

## ఎస్సీ ఎస్టీ బీసీలకు సముచిత న్యాయం



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):జూన్ 9**
కాంగ్రెస్ పార్టీతోనే ఎస్సీ ఎస్టీ బీసీలకు సముచిత న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బర్రె రాజ్ కుమార్ పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మంత్రి వర్గ విస్తరణలో ఇద్దరి ఎస్సీలకు ఒక బీసీకి క్యాబినెట్లో స్థానం కల్పించడం హర్షించదగ్గ విషయమని వారు అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీలకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలకు తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం అమలుకు అగ్రప్రాధాన్యం ఇచ్చిందన్నారు.రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలోకాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం అమలు చేసిందన్నారు. కొత్తగా చేరినముగ్గురితో కలిపి మొత్తం 14 మంది మంత్రులలో 8 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలే ఉన్నారని రాజ్ కుమార్ తెలిపారు.బడుగు బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ కేబినెట్ విత్తరణ చేయడం హర్షణీయమని అన్నారు.కొత్తగా ప్రమాణం చేసిన వారిలో ఇద్దరు ఎస్సీలు.అడ్లూరి లక్ష్మణ్ మాదిగ,గడ్డం వివేక్ మాల సామాజికవర్గానికి చెందిన వారుకాగా వాకిటి శ్రీహరి బీసీల్లో అత్యధిక జనాభా గల ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాల జనాభానే రాష్ట్రంలో అత్యధికశాతం ఉన్నట్లు కులసర్వేలో అధికారికంగా నిర్ధారణ కావడంతో పదవుల్లో వారికే అధిక ప్రాధాన్యమివ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించింది.

# బిఆర్ఎస్ వీడి బిజెపిలో చేరిక..

**కొత్తూరు మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు అమడపురం రణధీర్ గౌడ్..**


**కుమ్మరిగూడ గ్రామ బిజెపి నాయకులు ప్రదీప్ ఆధ్వర్యంలో**



**ప్రజావినికిడి,(కొత్తూరు):**కొత్తూరు మున్సిపాలిటీలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య రాష్ట్ర యువమోర్చా అధ్యక్షులు సేవెల్ల మహేందర్ సమక్షంలో కొత్తూరు మున్సిపాలిటీ కుమ్మరిగూడ గ్రామం నుంచి న్యాయవాది ప్రవీణ్ కుమార్ బిజెపిలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ,ప్రవీణ్ కుమార్ సుదీర్ఘకాలం 12 సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీలో పనిచేయడం జరిగింది కానీ రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ కి భవిష్యత్తు లేదని ఈ యొక్క నిర్ణయం తీసుకుంటూ ఏదైతే దేశంలో ఈ జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులు మరియు నరేంద్ర మోడీ ప్రవేశపెట్టినటువంటి పథకాలు దేశం కోసం నరేంద్ర మోడీ గారు తీసుకున్నటువంటి నిర్ణయాలకు ఆకర్షితులై నేను ఈ యొక్క పార్టీలో చేరడం జరిగింది అదేవిధంగా నేను ఈ యొక్క భారతీయ జనతా పార్టీ కోసం కష్టపడి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేస్తున్నాను.ఈ యొక్క కార్యక్రమంలో కొత్తూరు మున్సిపాలిటీ బిజెపి మాజీ అధ్యక్షులు నాగరాచారి కొత్తూరు మున్సిపాలిటీ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు షాద్ నగర్ కు మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ ల రాక..

**జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి.**
**షాద్ నగర్ పట్టణంలోని ఈడెన్ ప్లాజా ఫంక్షన్ హాల్ లో కార్యక్రమం**
**కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్...**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**నేడు ఉదయం 9:00 గంటలకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ , టి.పి.సి.సి అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్. షాద్ నగర్ వస్తున్నారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి పట్టణ చౌరస్తా లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఈడెన్ ప్లాజా ఫంక్షన్ హాల్ వరకు పాదయాత్రగా ర్యాలీ ఉంటుంది. అనంతరం సమావేశం,కార్యక్రమాలు ఉంటాయి.కావున నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా విభాగం నాయకురాలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరినైనది.

# ప్రైవేట్ లో చదివించి ఆర్థికంగా నష్టపోవద్దు..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. తల్లిదండ్రులకు ఎమ్మెల్యే శంకర్ విజ్ఞప్తి..**

**మీ డబ్బులు మీ వద్దే .. మీ పిల్లల భవిష్యత్తు మాదే..**

**లింగారెడ్డిగూడెం ఘనంగా బడిబాట కార్యక్రమం..**

**ఎమ్మెల్యే శంకర్ సమక్షంలో ప్రభుత్వ పాఠశాలలో చేరిన ఏడుగురు విద్యార్థులు..**




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల భవిష్యత్ ఉందని,ప్రైవేట్ పాఠశాలలు వద్దని ప్రైవేటులో ఫీజులు చెల్లించి తల్లిదండ్రులు అప్పుల పాలు కావద్దని ప్రైవేట్ వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రజలకు పిలుపునిచ్చారు.
ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామ బడిబాట కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. బడిబాట కార్యక్రమం సందర్భంగా గ్రామానికి చెందిన ఏడుగురు విద్యార్థులు ఎమ్మెల్యే సమక్షంలో ప్రభుత్వ పాఠశాలలో చేరారు. మండల విద్యాశాఖ అధికారి మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు తదితరులు హాజరయ్యారు.బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యా యులతో కలిసి పాల్గొన్న ఆయన విద్యార్థుల తల్లిదండ్రులకు కరపత్రాలను పంపిణీ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యా యులచే విద్యాబోధన ఉంటుందని, విశాలమైన తరగతి గదులు ఉంటాయని, ఆడుకోవడానికి మైదానాలు,తెలుగు, ఆంగ్లంలోనూ విద్యాబోధన ఉంటుందన్నారు. పిల్లల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుదామన్నారుప్రైవేట్ లో పిల్లలను అప్పులు సప్పులు చేసి చదివించొద్దని ఆర్థికంగా నష్టపోతారని ప్రభుత్వ పాఠశాలలో చదివించడం ద్వారా మీ డబ్బులు మీ వద్ద ఉంటాయని పిల్లల భవిష్యత్తు మాత్రం ప్రభుత్వం చేతిలో ఉంటుందని అన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# పిల్లలు ఎక్కే బస్సు ఫిట్‌గానే ఉందా..?

- స్కూల్ బస్సులు ఫిట్?నెస్ రూల్స్ పాటించాలన్న అధికారులు..
- పట్టుబడితే వాహనాలు సీజ్ చేస్తామని స్పష్టం..
- షాద్ నగర్ ప్రాంతీయ ఉప రవాణా శాఖ అధికారి "వాసు" హెచ్చరిక...
- షాద్ నగర్ లో మొత్తం 108 స్కూల్ బస్సులు.
- 80 శాతం బస్సుల ఫిట్ నెస్ పరీక్షలు పూర్తి...
- ఫిట్ నెస్ లేని 15 స్కూల్ బస్సుల నిరాకరణ..





**ప్రజావినికిడి,( షాద్ నగర్):** విద్యాసంస్థల పునః ప్రారంభానికి సమయం ఆసన్నమైంది. విద్యార్థుల రవాణాకు వినియోగించే వాహనాలకు తప్పనిసరిగా ఫిట్ నెస్(సామర్థ్య పరీక్షలు) నిర్వహించి,ఆర్టీఏ కార్యాలయం? నుంచి ధ్రువీకరణ పత్రం తీసుకోవాలి.అయితే ఫిట్నెస్ లేని ఏ బస్సుల కైనా అనుమతి ఉండబోదని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఆర్టీఏ అధికారి వాసు హెచ్చరిస్తున్నారు.షాద్ నగర్ లో మొత్తం 108 స్కూల్ బస్సులకు గాను ఇప్పటికే 80 బస్సులకు ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించి ధ్రువీకరించారు.అనేక లోపాలు ఉన్న 15 బస్సులకు ఫిట్నెస్ పరీక్షల ధ్రువీకరణను నిరాకరించారనీ తెలిపారు.ఈ రెండు మూడు రోజుల్లో మిగతా బస్సులకు కూడా ఫిట్నెస్ పరీక్షలు పూర్తవుతాయని అధికారి వాసు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థల బస్సుల ఫిట్‌నెస్ విషయంలో కొందరు ఆర్టీఏ అధికారులు ఉదాసీనంగా,ఏజెంట్లు చెప్పినట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో 2025 విద్యా సంవత్సరంలో కొన్ని బస్సులు సామర్థ్య పరీక్షలకు కచ్చితంగా అన్ని సౌకర్యాలు ఉంటేనే తప్ప అనుమతించడం లేదు.సామర్థ్య పరీక్షలు చేయించని విద్యా సంస్థల బస్సుల విషయంలో విద్యా సంస్థల యాజమాన్యాలకు నోటీసులు ఇవ్వడంతో పాటు వాటి వివరాలను తెలుసుకోవాల్సి ఉంటుంది.ఈ విషయంలో ఆర్టీఏ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తే విద్యార్థులను ప్రమాదంలోకి నెట్టినట్లే..అందుకే

షాద్ నగర్ లో పకడ్బందీగా ఫిట్నెస్ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఎట్టి పరిస్థితుల్లో ఫిట్నెస్ లేని బస్సులను గుర్తించబమని అధికారి వాసు హెచ్చరించారు. సోమవారం కూడా ప్రాంతీయ కార్యాలయంలో పెద్ద ఎత్తున ఫిట్నెస్ పరీక్షలను నిర్వహించారు.

స్కూల్ బస్సు ఫిట్నెస్ రూల్స్.

15 సంవత్సరాలు నిండిన వాహనాలను స్టూడెంట్స్? రవాణాకు ఉపయోగించకూడదు. స్కూల్ బస్సు పూర్తి కండిషన్‌లో ఉండాలి.విద్యా సంస్థ పేరు,సెల్?ఫోన్ నంబరు,పూర్తి అడ్రస్ బస్సు ఎడమవైపు, ముందు భాగంలో స్పష్టంగా కనిపించేలా రాయాలి.ప్రతి విద్యాసంస్థ యాజమాన్యం డ్రైవర్ ఆరోగ్య పట్టిక నిర్వహించాలి.డ్రైవర్ షుగర్,బీపీ, కంటిచూపు వంటి ప్రాథమిక పరీక్షలను ప్రతి 3 నెలలకోసారి చేయించాలి.డ్రైవర్‌కు 5 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.ప్రథమ చికిత్స పెట్టె అందుబాటులో ఉండాలి.అత్యవసర ద్వారం ఉండాలి. దానిపై స్పష్టంగా అత్యవసర ద్వారం అని రాసి ఉండాలి. బస్సుకు సంబంధించిన వైపర్స్, విండ్ స్క్రీన్, పార్కింగ్ లైట్స్, లైటింగ్స్,ఉండాలి. బస్సు టైర్లు కూడా కండిషన్‌గా ఉండాలి. ప్రతి బస్సులో మంటలు ఆర్పే పరికరాలు ఉండాలి. డ్రైవర్‌కు విద్యార్థులు బస్సు ఎక్కడం,దిగడం స్పష్టంగా కన్పించే విధంగా అద్దాలు అమర్చుకోవాలి.ప్రతి బస్సులో అటెండర్ ఉండాలి.బస్సులో ప్రయాణిస్తున్న స్టూడెంట్స్ పట్టిక కూడా ఉండాలి. బస్సులో స్టూడెంట్స్ బ్యాగులు పెట్టుకొనే విధంగా అరలు ఏర్పాటు చేయాలి. కిటికీలకు మధ్యలో లోహపు కడ్డీలు కచ్చితంగా ఉండాలి. పుట్‌బోర్డ్‌పై మొదటి మెట్టు భూమికి 325 మిల్లీ మీటర్ల ఎత్తు మించకుండా చూడాలి. అన్ని మెట్లు జారకుండా లోహంతో నిర్మించాలి.

### పట్టుబడితే వాహనాలు సీజ్..
### - ఆర్టీఏ అధికారి వాసు..

విద్యాసంస్థల ప్రారంభంలోగా బస్సులన్నింటికి సామర్థ్య పరీక్షలు చేయించాలని షాద్ నగర్ ఉప రవాణాశాఖ అధికారి వాసు తెలిపారు.ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, తనిఖీలు ముమ్మరం చేస్తామని స్పష్టం చేశారు. పట్టుబడితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు జరిమానా విధిస్తామని, పరీక్షలకు రాని బస్సులకు సంబంధించి యజమానులకు నోటీసులు పంపిస్తామని వెల్లడించారు.

## మహిళలు శక్తి సామర్థ్యాలను పెంచుకోవాలి..

### షాద్ నగర్ ఆర్డీవో ఎన్ఆర్ సరిత..
### పవర్ క్వీన్స్ ఫిట్ నెస్ క్లబ్ ను ప్రారంభించిన ఆర్డీవో..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** మహిళలు తమ శక్తి సామర్థ్యాలను పెంచుకొని ఆరోగ్యవంతంగా జీవించాలని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఆర్డీవో ఎన్ఆర్ సరిత సూచించారు.సోమవారం షాద్ నగర్ పట్టణంలో ఎస్.ఆర్.కె ఫిట్ నెస్ క్లబ్ జిమ్ అధినేత షారుక్ ఖాన్ సారథ్యంలో పవర్ క్వీన్స్ ఫిట్ నెస్ క్లబ్ ను స్థానిక ఆర్డిఓ ఎన్ఆర్ సరిత స్థానిక మహిళలతో కలిసి లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిమ్ అధినేత షారుఖ్ ఖాన్ ఆర్డీవోకు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం జిమ్ లో ఏర్పాటుచేసిన పలు యంత్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్డీవో సరిత మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున అత్యాధునిక జిమ్ ఏర్పాటు చేయడం మహిళల సాధికారతకు పట్టం కట్టే విధంగా ఏర్పాట్లు చేయడం ఎంతో అభినందనీయమని నిర్వాహకులను ప్రశంసించారు. మహిళలు ఆరోగ్యంగా పటిష్టంగా ఉన్నప్పుడే సమాజంలో మంచి ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు. మహిళలకు ప్రత్యేకంగా జిమ్ ఏర్పాటు చేయడం విశేషమని అభినందనలు తెలిపారు.

### భాగ్యనగర్ కాలనీలో మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి చేతుల మీదుగా
## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన..
### సంతోషం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ లోని భాగ్యనగర్ కాలనీలో ఇందిరమ్మ పథకం ద్వారా లబ్ది పొందిన ఇందిరమ్మ ఇండ్లకు సోమవారం రోజు షాద్ నగర్ మున్సిపల్ కమీషనర్ సునీత రెడ్డి చేతులమీదుగా భూమిపూజ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,షాద్ నగర్ టౌన్ అధ్యక్షులు కొంకల్ల చెన్నయ్య,గ్రంధాలయ ట్రెజారర్ కత్తి చంద్రశేఖర్ అప్ప, జామల్పూర్ చందులాల్,తార, సందీప్ సాయి,మేకల వెంకటేష్,రవి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖదిర్, శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి..

ఫరూక్ నగర్ మండలంలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు.. హాజిపల్లి, చిలకమర్రి, రామకృష్ణాపూర్ గ్రామాల్లో సదస్సులు..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** భూ భారతిలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను గ్రామాల్లో ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని షాద్ నగర్ తహసిల్దార్ పార్థసారథి,డిప్యూటీ తహసిల్దార్ ఆనంద్ సింగ్ లు సూచించారు. సోమవారం ఫరూక్ నగర్ మండలంలో తహసిల్దార్ పార్థసారథి,డిప్యూటీ తహసిల్దార్ ఆనంద్ సింగ్ ఆధ్వర్యంలో వేరువేరుగా మండలంలోని హాజిపల్లి,చిలకమర్రి, రామకృష్ణాపూర్ గ్రామాల్లో సదస్సులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రైతులు ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు అధికారులను కలుసుకున్నారు. తప్పుల సవరణ, విరాసత్ తదితర ముఖ్యమైన అంశాల విషయంలో రెవెన్యూ సదస్సులో ప్రజలు తమ వద్దకు పరిష్కారం కోసం వస్తున్నారని ఇరువురు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రజలు నిరభ్యంతరంగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు.ప్రజల వద్దకే గ్రామాల్లో సదస్సులు నిర్వహించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకుందని ఇలాంటి గొప్ప అవకాశాన్ని రైతులు ప్రజలు నిర్లక్ష్యం చేయకూడదని వారు కోరారు.ఇలాంటి భూ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావచ్చని వారు ప్రజలకు సూచించారు.

## వాటర్ వర్క్ సమస్యలపై జీఎంకు వినతి పత్రం సమర్పించిన కార్పొరేటర్..



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** అంబర్ పెట్ డివిజన్ వాటర్ వర్క్ సమస్యలపై నారాయణగూడ కార్యాలయంలో జిఎం రామకృష్ణను కలిసి వినతి పత్రాన్ని కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,అంబర్ పెట్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కృషితో అంబర్ పెట్ డివిజన్ కు 80 లక్షల రూపాయల వాటర్ వర్క్స్ కి సంబంధించినటువంటి పనులు మంజూరు అయినప్పటికీ, పనులు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడం వలన జిఎంతో కలిసి త్వరితగతిన మంచినీటి,డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే డివిజన్ లో అనేక చోట్ల మ్యాన్ హోల్స్ కుంగిపోవడం జరిగిందని,వీలైనంత త్వరగా నూతన మ్యాన్ హోల్స్ ఏర్పాటు చేయవలసిందిగా జిఎంతో తెలిపారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన జిఎం వీలైనంత త్వరగా అవసరమైన చోట నూతన మంచినీటి, డ్రైనేజ్ పైప్ లైన్లు రెండు రోజుల్లో నూతన మ్యాన్ హోల్స్ పనులు ప్రారంభిస్తామని హామీ నిచ్చారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిజిఎం విష్ణువర్ధన్ రెడ్డి,ఏఈ ప్రదీప్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబర్ పెట్ డివిజన్ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్, సోషల్ మీడియా అధ్యక్షుడు రంగు ఉదయ్ కిరణ్ గౌడ్, సంతోష్ చారి,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులకు మాటిచ్చి నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చిత్రపటానికి
## పాలాభిషేకం చేసిన షాద్ నగర్ ముదిరాజ్ సంఘం..

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు..
### వాకిట శ్రీహరి ముదిరాజ్ కు మంత్రి పదవి ఇచ్చినందుకు హర్షం..




**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో షాద్ నగర్ చౌరస్తాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,స్థానిక ఎమ్మెల్యే శంకర్ కు ముదిరాజుల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజుకు ఇచ్చిన మాట ప్రకారం ముదిరాజులకు మంత్రివర్గంలో స్థానం కల్పించినందుకు షాద్ నగర్ ముదిరాజ్ సంఘం సభ్యులు షాద్ నగర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ తాలూకా అధ్యక్షులు మంగ వెంకటేష్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు అందెపైలయ్య,అంచె రాములు,సంఘం గౌరవ సలహాదారులు కొంకల చెన్నయ్య,చెట్ల జంగయ్య సంఘం కోశాధికారి కొండే యాదయ్య, ముదిరాజ్ సంఘం యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ,యువత ఉపాధ్యక్షులు మంగ అశోక్,జాయింట్ సెక్రటరీ గడ్డమీద రమేష్, ఫరూఖ్ నగర్ మండల్ అధ్యక్షులు కుడుముల బాలరాజ్, కేశంపేట మండల్ ఇన్చార్జ్ తీగల గోపాల్, షాద్ నగర్ మహిళా అధ్యక్షురాలు అనసూయ పరూక్ నగర్ మండల్ యువత అధ్యక్షులు బుద్దా నర్సింలు, నాయకులు తంగడపల్లి శంకర్ మేకల వెంకటేష్ అలాగే కార్యవర్గము పిట్టల అంజయ్య, మన్నే రవి,గుగ్గిల రవి, చల్ల భరత్,మంగ మధు,గుడాల గిరిబాబు,మంకాల శ్రీశైలం,మొగిలిగిద్ద భరత్,నీరటి వాసు, రాజ మౌని రాజు ఎలికట్ల రాము రాయికల్ సంద నర్సింహులు, జగదీశ్వర్ మంగ కిరణ్ తేజ్ కార్తీక్ ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజులు అత్యధిక జనాభా కలిగి ఉన్నారు కాబట్టి స్థానిక సంస్థ ఎలక్షన్లలో వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ బాణాసంచా కాల్చారు.

### జాణంపేటలో భవాని మాత ఆలయ
## విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవం.

**అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి.. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పోలిట్ బ్యూరో సభ్యులు బక్కాని నరసింహులు..**

**హాజరైన మాజీ కౌన్సిలర్ ప్రతాపరెడ్డి (చింటూ),కుమార్ గౌడ్,కాను అనంతయ్య,భూపాల్, తదితర నాయకులు..**

**మాజీ కౌన్సిలర్ బచ్చలి నర్సింహా ఆధ్వర్యంలో ఆలయ విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవం..**





ప్రజావినికిడి,(షాద్ నగర్): ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండేలా అమ్మవారి చల్లని చూపు ఆశీస్సులు సకల జనులపై ఎల్లప్పుడూఉండేలా చూడాలని అమ్మవారిని కోరుకున్నారు షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కాని నరసింహులు. షాద్ నగర్ పట్టణంలోని 14వ వార్డులో మాజీ కౌన్సిలర్ బచ్చలి నర్సింహా ఆధ్వర్యంలో భవానిమాత ఆలయ విగ్రహా పునః ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.ఆలయ విగ్రహా పునః ప్రతిష్ట మహోత్సవంలో బక్కని నరసింహులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# ముదిరాజులు గర్వించదగ్గ విషయం..

## తెలంగాణ రాష్ట్ర బిసి కార్యదర్శి జి విజయ్ కుమార్..

**మాక్తల్ ఎమ్మెల్యే ముదిరాజ్ ముద్దుబిడ్డ వాకిటి శ్రీహరి కి మంత్రి పదవి ఇచ్చిన శుభ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
తొలిసారి గెలిచిన ఆ ముదిరాజ్ ఎమ్మెల్యే వాకిటి శ్రీ హరి ఆశలు ఫలించాయి.ఇన్నాళ్లు ఊరించిన ఆ మంత్రి పదవి ఎట్టకేలకు వరించింది.సామాజిక సమీకరణాలు కూర్పు నాటి సర్పంచ్‌ను కేబినెట్ మంత్రి వరించింది.ఏది ఏమైనా ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కడంతో ముదిరాజ్ సంఘాలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం బీసీ కార్యదర్శి జి విజయ్ కుమార్ మాట్లాడుతూ,బీసీ సామాజిక వర్గం నుంచి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి కేబినెట్ బర్త్ వరించిందనీ రాష్ట్రంలోనే బలమైన ముదిరాజ్ సామాజికవర్గం నుంచి గెలిచిన వాకిటి శ్రీహరి.. తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ముదిరాజ్ సామాజికవర్గం తెలంగాణ రాష్ట్ర బీసీ నుంచి గెలిచిన ఒక్కగానొక్క ఎమ్మెల్యే కావడం ఆయనకు వరంగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా బీసీల్లో ముదిరాజ్ సామాజికవర్గం చాలా బలంగా ఉంది.

## వికసిత్ భారత్ లక్ష్యంగా నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి పనులు

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి..

**స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయండి దేపల్లే అశోక్ గౌడ్ పిలుపు...**

**ప్రజావినికిడి,(నందిగామ):**సోమవారం రోజు ముఖ్య కార్యకర్తల కార్యశాల నందిగామ కేంద్రంలోని ఈదుల్లాఎల్లమ్మ దేవాలయం వద్ద బిజెపి నందిగామ మండల అధ్యక్షులు వడ్ల అరవింద్ చారి అధ్యక్షతన మండల సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా ప్రధానకార్యదర్శి దేపల్లే అశోక్ గౌడ్ పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు.ఈ దేశం సురక్షంగా,సుభిక్షంగా ఉండాలంటే ప్రపంచంలో నెంబర్ వన్ గా



ఎదగాలంటే భారతీయ జనతా పార్టీ తెలపాలన్నారు. పర్యావరణాన్ని ద్వారా సాధ్యపడుతుందని ప్రజలకు పరిరక్షించేందుకు మాతృ వందనం పేరుతో ప్రతి కార్యకర్త మొక్కలను నాటి సంరక్షించాలని తెలిపారు.రాబోయే యోగా దినోత్సవం అన్ని గ్రామాలలో నిర్వహించేందుకు తగిన కసరత్తును చేయాలని సూచించారు. అదేవిధంగా దీన్ దయాల్ బలిదాన్ దివాస్ సందర్భంగా కార్యక్రమాలు చేపట్టాలని సూచించడం జరిగింది.
అలాగే ఈ కార్యక్రమానికి హాజరై తల్లికి వందనం పేరుతో ఒక మొక్కలు నాటాడం జరిగింది.
ఈ యొక్క కార్యక్రమంలో బి లక్ష్మణ్ గౌడ్, కృష్ణమోహన్ గుప్తా,సి. అశోక్,బి వెంకటేష్,ఎన్ అశోక్,మల్లేష్,సాగర్, శ్రీశైలం,రవికుమార్, రాజు,రాజశేఖర్ హేమంత్, ప్రశాంత్, శ్యామల మల్లేష్, శంకరయ్య,సంజీవ మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి..

**ఫరూక్ నగర్ మండలంలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు.. హాజిపల్లి, చిలకమర్రి, రామకృష్ణాపూర్ గ్రామాల్లో సదస్సులు..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
భూ భారతిలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను గ్రామాల్లో ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని షాద్ నగర్ తహసిల్దార్ పార్ధసారథి,డిప్యూటీ తహసిల్దార్ ఆనంద్ సింగ్ లు సూచించారు. సోమవారం ఫరూక్ నగర్ మండలంలో తహసిల్దార్ పార్ధసారథి,డిప్యూటీ తహసిల్దార్ ఆనంద్ సింగ్ ఆధ్వర్యంలో వేరువేరుగా మండలంలోని హాజిపల్లి,చిలకమర్రి, రామకృష్ణాపూర్ గ్రామాల్లో సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రైతులు ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు అధికారులను కలుసుకున్నారు. తప్పుల సవరణ, విరాసత్ తదితర ముఖ్యమైన అంశాల విషయంలో రెవెన్యూ సదస్సులో ప్రజలు తమ వద్దకు



పరిష్కారం కోసం వస్తున్నారని ఇరువురు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు నిరభ్యంతరంగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు.ప్రజల వద్దకే గ్రామాల్లో సదస్సులు నిర్వహించే విధంగా ప్రభుత్వం




చొరవ తీసుకుందని ఇలాంటి గొప్ప అవకాశాన్ని రైతులు ప్రజలు నిర్లక్ష్యం చేయకూడదని వారు కోరారు.ఇలాంటి భూ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావచ్చని వారు ప్రజలకు సూచించారు.

## శని శింగనాపూర్ ఆలయంలో ఉప్పల శ్రీనివాస్

# కుటుంబ సభ్యుల ప్రత్యేక పూజలు..





**ప్రజావినికిడి,(నాగోల్):**
మహారాష్ట్రలోని శని శింగనాపూర్ లో ఉన్న ఈ ఆలయం శని దేవుని కి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేసిన టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అలాగే రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ,ఆ స్వామి వారి ఆశీస్సులు అందరి మీద వుండాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి అని ఆయన అన్నారు.ఇక్కడి దైవము స్వయంభు అనగా భూమి నుండి స్వయంగా ఉద్భవించిన నల్లని, గంభీరమైన రాతి విగ్రహం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి ఉప్పల స్వప్న, కుమారుడు ఉప్పల సాయి కిరణ్ కోడలు శర్వరీ,చిన్న కుమారుడు సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ స్కూల్ ఫీజులపై రాయితీ కల్పించండి..

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి జర్నలిస్టుల వినతి పత్రం..

## విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేసిన టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు..





**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో రాయితీ కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సలీం, ఉపాధ్యక్షుడు కొనియాల భాస్కర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు చెక్కల శ్రీశైలం, కార్యదర్శి రాఘవేందర్ యాదవ్ (రఘు) తో పాటు కార్యవర్గ సభ్యులు కోరారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కి టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జర్నలిస్టుల పిల్లలు కార్పొరేట్ పాఠశాలల్లో విద్యను అభ్యసించేందుకుగాను ఫీజులు రాయితీ కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో మాదిరిగా ఉన్న ఫీజులో 50% రాయితీ కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని పేర్కొన్నారు.ఇప్పటికే కొన్ని జిల్లాల్లో విద్యాశాఖ ప్రత్యేక సర్కులర్ ను జారీ చేశారని గుర్తు చేశారు. మరో మూడు రోజుల్లో విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే అవకాశం ఉంది కాబట్టి సంబంధిత విద్యాశాఖ అధికారులు సకాలంలో స్పందించి రాయితీకి సంబంధించిన సర్కులర్ ను జారీ చేసేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ నియోజకవర్గ అధ్యక్షులు దామోదర్ రెడ్డి,వర్కల చందు, ప్రేమ్,డి.శ్రీనివాస్,రాజ్ కుమార్,శ్రావణ్, మహేందర్,కలెక్టరేట్ రిపోర్టర్లు ప్రదీప్, పాండు,బాలు, భాస్కర్,పాండురంగ రెడ్డి,పాండు యాదవ్, శ్రీనివాస్,ఇలియాజ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తడిచెత్త,పొడిచెత్త పై అవగాహన కార్యక్రమం..

**పాల్గొన్న రంగారెడ్డి జిల్లా జేడీ సంధ్య, మున్సిపల్ కమీషనర్ సునీతా రెడ్డి..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ 11వ వార్డులో మున్సిపల్ కమీషనర్ సునీత రెడ్డి అధ్యర్యంలో తడి చెత్త, పొడి చెత్త అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా జేడీ సంధ్య పాల్గొని కాలనీవాసులకు దీనిపై అవగాహన కల్పించి తడి చెత్త,పొడి చెత్త ను ఏ విదంగా వేరు చేసి మున్సిపాలిటీ వారు ఇచ్చిన బకెట్ లలో వేయాలి దానిపై వివరించారు.వర్షాకాలం లో రోగాలు ప్రబల కుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా జేడీ సంధ్య, మున్సిపల్ కమీషనర్ సునీత రెడ్డి, ఎఈ రాయుడు,ఏఈ సాయికిరణ్,ఆర్ పి భరతమ్మ, మాజీ కౌన్సెలర్ పిల్లి శారదా శేఖర్,జవాన్,లింగం మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ గమనికల విశ్లేషణ అవసరం..

## ప్రారంభించిన మంత్రులు కార్పొరేటర్లు..



**ప్రజావినికిడి,(నాగోల్):**నాగోల్ డివిజన్ లో జిఎస్ఐ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో భారత ప్రభుత్వం గనుల శాఖకు చెందిన జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా జి ఎస్ ఐ ఆధ్వర్యంలో "తదుపరి తరం జియోఫిజిక్స్ 2025 భూమి యొక్క దాచిన నిధులను అన్లాక్ చేయడం.సదస్సు ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి హాజరై,భూగర్భ గణాంకాల ప్రాధాన్యతను వివరించారు. అభివృద్ధి చెందుతున్న భారత భవిష్యత్తులో జి ఎస్ ఐ కీలక పాత్రను వివరిస్తూ,ఆధునిక సాంకేతికతల వాడకంతో భూగర్భ గమనికల విశ్లేషణ అవసరమని తెలిపారు.ప్రత్యేక అతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని, పరిశోధన ఆధారిత డేటా మరియు ఆధునిక టెక్నాలజీ ద్వారా పర్యావరణ అనుకూలమైన గనుల తవ్వకాలు ఎలా సాధ్యమవుతాయన్నదానిపై కీలక వ్యాఖ్యలు చేశారు.భూగర్భ గణాంకాలు జాతీయ ఆర్థిక వ్యవస్థకు ఎంతగానో దోహదం చేస్తున్నాయని చెప్పారు.వారితో పాటు నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సదస్సులో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన భౌతిక శాస్త్రవేత్తలు, పరిశోధకులు నిపుణులు పాల్గొని నూతన సాంకేతికతలపై చర్చలు జరిపారు. భూగర్భ సంపదల పరిశోధనలో ఉపయోగించే డేటా విజువలైజేషన్ టూల్స్, తక్కువ నష్టం కలిగించే తవ్వకాల వంటి అంశాలపై ప్రదర్శనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు వనిపల్లి



శ్రీనివాస్ రెడ్డి,మాజీ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి,జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి, కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మేకల శిల్పా రెడ్డి,డివిజన్ అధ్యక్షులు,మహిళా మోర్చా నాయకులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా వాడకాన్ని తగ్గించి

# పర్యావరణాన్ని కాపాడాలి

**రాయపర్తి/జూన్9ప్రజావినికిడి,**
యూరియా వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని పరిశోధన సంస్థ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ అన్నారు.మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రం అధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ యాత్ర సందర్భంగా మండలంలోని కాట్రపల్లి,బురహన్ పల్లి, మైలారం, మొరిపిరాల,తిర్మలాయపల్లి, గన్నరం





గ్రామాలలోని రైతులకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటను ముందుగా సాగు చేయడం వల్ల అధిక దిగుబడి, తెగుళ్ల,చీడపీడల ప్రభావం తగ్గించవచ్చని రైతులకు సూచించారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలన్నారు. వ్యవసాయంతో పాటు పశుపోషణ, చేపల పెంపకం వంటి అనుబంధ రంగాలలోనూ రైతులు దృష్టి పెట్టాలన్నారు.పర్యావరణ పరిరక్షణకు రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన శాస్త్రవేత్త డా.రాజు, మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం, హరికృష్ణ గోపిక, భార్గవి,అర్చన, తదితరులు పాల్గొన్నారు.

# మేఘాలయ హనీమూన్ కేసులో ట్విస్ట్

## భర్త రఘువంశీ హత్యకు భార్యనే కుట్ర -భార్య సోనమ్‌ను యూపిలో అరెస్ట్ చేసిన పోలీసులు

**న్యూఢిల్లీ,జూన్9 ప్రజావినికిడి:**
భార్యతో కలిసి హనీమూన్ కు వచ్చిన ఇండోర్ వ్యక్తి మేఘాలయలో దారుణ హత్యకు గురైన ఘటనలో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. భార్యనే భర్త హత్యకు కుట్ర పన్నారనే ఆరోపణలపై ఆమెను పోలీసులు అరెస్టు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని గాజీపూర్‌లో అతని భార్యను అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి మరో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. మేఘాలయ డీజీపీ ఇదాషిషా నోంగ్‌రాంగ్ మాట్లాడుతూ.. 28 ఏళ్ల రాజా రఘువంశీ హత్యకు భార్య సోనమ్ హనీమూన్ సమయంలో హంతకులను నియమించుకుని కుట్ర పన్నారని తెలిపారు. ఇటీ-వల వివాహం చేసుకున్న ఈ జంట మే నెలలో మేఘాలయకు చేరుకుని అక్కడి అందమైన ప్రదేశాలను సందర్శించారు. వారు చివరిసారిగా మే 23న సోహ్రా ప్రాంతంలో కనిపించారు. తర్వాత వారు కనిపించ కుండా పోయినట్లు- వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.ఈ క్రమంలో జూన్ 2న చిరపుంజి సమీపంలోని సోహ్రారిమ్ వద్ద ఉన్న లోయలో రాజా రఘువంశీ మృతదేహం కనుగొన్నారు. ఆ జంట అదృశ్యమైన రోజున మరో ముగ్గురు వ్యక్తులతో కనిపించారని స్థానిక టూరిస్ట్ గైడ్ పోలీసులకు చెప్పాడు. తర్వాత 17 రోజులుగా కనిపించకుండా పోయిన సోనమ్ ను ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్‌లోని
రోడ్డు పక్కన ఉన్న ఓ తినుబండారంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రజా హత్య కేసులో ఏం జరిగిందనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.



మేఘాలయలో ఇండోర్ జంట అదృశ్యం కేసులో భార్యను ఉత్తర్‌ప్రదేశ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దాంతో ఈ కేసు కీలకమలుపు తిరిగింది. కాంట్రాక్ట్ కిల్లర్లకు సుపారీ ఇచ్చి భర్త రాజా రఘువంశీని సోనమ్ చంపించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. అయితే తన కుమార్తె అమాయకురాలిని ఆమె తండ్రి దేవీసింగ్ పేర్కొన్నారు. నా కుమార్తెకు ఏ పాపం తెలియదు. నా బిడ్డపై నాకు పూర్తి నమ్మకం ఉంది. ఆమె అలా చేసి ఉండదు. ఇరుకుటుంబాల సమ్మతితోనే వారి పెళ్లి జరిగింది. గాజీపుర్‌లోని రోడ్డుపక్కన ఒక హోటల్ వద్దకు ఆమె చేరుకుంది. అప్పుడు ఏడుస్తూనే ఉంది. అక్కడినుంచి ఫోన్ చేసి, తన లొకేషన్ చెప్పింది. పోలీసులు అక్కడికి వెళ్లి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఇంతవరకు నేను నా కుమార్తెతో మాట్లాడలేదు. ఆమె అలా ఎందుకు చేస్తుంది. మేఘాలయ పోలీసులు అబద్ధం చెప్తున్నారు. నా కుమార్తె తనంతటతానుగానే గాజీపుర్‌కు వచ్చింది. ఆమెను మేఘాలయలో అరెస్టు చేయలేదు. ఈ కేసులో సీబీఐ దర్యాప్తు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నానని వాపోయారు. ఇన్ని రోజులకు తన కుమార్తె ప్రాణాలతో బయటపడినందుకు సోనమ్ తల్లి ఊపిరి పీల్చుకున్నారు. అయితే అల్లుడి హత్య వెనక ఎవరున్నారో తెలుసుకోవాలని అనుకుంటున్నామని అన్నారు. రాజా రఘువంశీ కుటుంబం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తోంది. మే 11న అతడికి సోనమ్‌తో వివాహం జరగ్గా.. 20న హనీమూన్ కోసం ఈ నవ దంపతులు మేఘాలయకు వెళ్లారు. అయితే, ఈ జంట మే 22న ఓ ద్విచక్ర వాహనాన్ని అద్దెకు తీసుకొని మౌలాకియాత్ అనే గ్రామానికి చేరుకున్నట్లు- మేఘాలయ అధికారులు తెలిపారు. అక్కడే వారి ఆచూకీ గల్లంతు కాగా.. 11 రోజులకు రఘువంశీ మృతదేహం బయటపడింది. తాజాగా సోనమ్ ఉత్తరప్రదేశ్‌లోని గాజీపుర్‌లో పోలీసుల ఎదుట లొంగిపోయింది. ఆమెకు సహకరించిన మరో ముగ్గురిని కూడా అరెస్టు చేసినట్లు- తెలిపారు. రఘువంశీని చంపేందుకు అతడి భార్య సోనమ్ తమకు సుపారీ ఇచ్చినట్లు- నిందితులు విచారణలో వెల్లడించారు. ఆమెకు రాజ్‌కుశ్వాహ్ అనే వ్యక్తితో సంబంధం ఉందని, దాంతో ఆమె తన భర్త హత్యకు కుట్ర పన్నిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. సోనమ్ మాకు కాల్ చేసింది. మా సమాచారంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఆమె చాలా భయపడిపోయింది. సోనమ్ లొకేషన్ ఉత్తర్‌ప్రదేశ్‌లో ఉంది. మధ్యప్రదేశ్‌లో ఇతర అనుమానితుల్ని అరెస్టు చేశారు. ఇక్కడ చాలా తేడా కనిపిస్తోంది. ఆమె చెప్పిన తర్వాతే ఏం జరిగిందనే దాన్ని మేం నమ్ముతాం అని మృతుడి సోదరుడు విపిన్ మీడియాకు వెల్లడించారు.

# టీవీ చర్చలో మహిళలపై అసభ్య విమర్శలు

### యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్

### సాక్షి కార్యాలయంపై అమరావతి మహిళల దాడియత్నం

### మహిళల పట్ల గౌరవంగా ఉండాలని వెంకయ్య సూచన



**విజయవాడజూన్9 ప్రజావినికిడి:**టీవీ చర్చలో అమరావతి మహిళలను వేశ్యయలతో పోల్చడంపై ఉద్రిక్తత కొనసాగుతోంది. ఈ క్రమంలో టీవీ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును ఎపి పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని జర్నలిస్టు కాలనీలో ఉన్న ఆయన ఇంటికి వెళ్లి శ్రీనివాసరావును అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుండి గుంటూరుకు తీసుకొస్తున్నారు. అమరావతి వేశ్యల రాజధాని అంటూ … సాక్షిలో కొమ్మినేని నిర్వహించిన చర్చలో జర్నలిస్టు క్రిష్ణంరాజు చేసిన వ్యాఖ్యల పైన పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. దీనిపై గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసు స్టేషన్‌లో రాజధాని రైతులు, మహిళలు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు శ్రీనివాసరావును అరెస్టు చేశారు. మరోవైపు విజయవాడ ఆటోనగర్‌లోని సాక్షి కార్యాలయం వద్ద అమరావతి మహిళలు ఆందోళనకు దిగారు. కార్యాలయం బోర్డును తొలగించారు. ఈ క్రమంలో సాక్షి యాజమాన్యం కార్యాలయం గేటుకు తాళాలు వేసింది. దీంతో మహిళా నేతలు గేటు ఎక్కి నిరసన తెలిపారు. మహిళలపై అసభ్యకర వ్యాఖ్యల పట్ల జగన్, భారతి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజధాని వాసులు, మహిళలు సాక్షి కార్యాలయంలోకి కోడిగుడ్లు విసిరారు. మరోవైపు శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలో సాక్షి దినపత్రిక కార్యాలయం వద్ద మహిళలు ఆందోళన చేశారు. తెలుగు యువత, టీఎన్‌ఎస్‌ఎఫ్, తెలుగు మహిళలు ఇందులో పాల్గొన్నారు. సాక్షి కార్యాలయం బోర్డును కూల్చి నిరసన తెలిపారు. ఇదిలావుంటే అమరావతి మహిళలను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. భూములిచ్చిన రైతులపై కొందరు నోరు పారేసుకోవడం దారుణమన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు అత్యంత హేయమైనవి, సభ్యసమాజం సహించలేనివని చెప్పారు. ఎకరా భూమి ఉన్న రైతులు కూడా రాజధాని కోసం భూములిచ్చారని గుర్తుచేశారు. భవిష్యత్ తరాల కోసం వారు చేసిన త్యాగాలు నిరుపమానమైనవని కొనియాడారు. ఆడబిడ్డల ఆత్మగౌరవానికి భంగం కలిగించడం క్షమించరాని నేరమని, బాధ్యులైన ప్రతిఒక్కరిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని వెంకయ్యనాయుడు కోరారు.

# తిరుమలలో కొనసాగుతున్న రద్దీ

**తిరుమలజూన్9 ప్రజావినికిడి:**తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వేసవి సెలవులు కదగ్గర పడడంతో భక్తులు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో వస్తున్నారు. ఆదివారం ఉదయం స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులతో అన్ని కంపార్ట్‌మెంట్స్ పూర్తిగా నిండిపోయి.. వెలుపల క్యూ లైన్‌లో వేచి ఉన్నారు. దీంతో శ్రీవారి సర్వదర్శనానికి 20 గంటల సమయం పడుతోంది. సోమవరం కూడా రద్దీ కొనసగింది. 88,257 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా.. 45,068 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.68 కోట్లు- అని టీటీడీ అధికారులు వెల్లడించారు. ఓవైపు వేసవి సెలవులు ముగింపుకు రావడం, మరోవైపు వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ప్రతి రోజు వేలాది మంది భక్తులు తిరుమలకు వస్తున్నారు. మరో వారం రోజుల పాటు- భక్తుల రద్దీ కొనసాగే అవకాశం ఉందని టీటీడీ అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తులకు తగిన ఏర్పాట్లను టీ-టీ-డీ అరేంజ్ చేస్తోంది. ఇటీ-వల కాలంలో మెట్ల మార్గం, రోడ్డు మార్గాల్లో పులులు సంచరిస్తుండడంతో.. భక్తులు రక్షణ కోసం టీటీడీ, ఫారెస్ట్, పోలీసుల అధికారులు చర్యలు తీసుకుంటు-న్నారు.

# ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అస్వస్థత

### మూలపెద్దమ్మ దేవరలో కళ్లు తిరిగి పడిపోయిన అఖిల



**నంద్యాల,జూన్9 ప్రజావినికిడి:**ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అస్వస్థతకు గురయ్యారు. స్పృహ తప్పికిందపడిపోయారు. ఆ వివరాల్లోకి వెళితే.. అఖిల ప్రియ దొర్నిపాడు మండలం డబ్ల్యూ గోవిందిన్నెలో జరిగిన మూల పెద్దమ్మ దేవరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గరుడ దీపాన్ని మోశారు. గరుడ దీపం మోసిన తర్వాత ఆమె అస్వస్థతకు గురయ్యారు. బీపీ కారణంగా స్పృహ తప్పిపడిపోయారు. ఆమెను వెంటనే అంబులెన్స్‌లో ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి వైద్యులు ఆమెకు చికిత్స అందిస్తున్నారు. భూమా అఖిల ప్రియ అస్వస్థతకు గురయ్యారని తెలియటంతో టీ-డీపీ శ్రేణులు భారీగా ఆస్పత్రికి చేరుకున్నారు. డబ్ల్యూ గోవిందిన్నె మూల పెద్దమ్మ దేవరకు జిల్లాలో ఎంతో విశిష్టత ఉంది. 11 ఏళ్ల తర్వాత ఇప్పుడు దేవర జరుగుతోంది. ఆదివారం నుంచి దేవర మొదలైంది. మొత్తం మూడు రోజుల పాటు- దేవర జరగనుంది. 8వ తేదీ దేవీ ఉత్సవం జరిగింది. ఈ రోజు(సోమవారం) గండదీప పూజలు జరిగాయి. 10వ తేదీన.. అంటే మంగళవారం ఎల్లమ్మ పూజలు జరుగుతాయి. ఎల్లమ్మ పూజలతో దేవర ముగుస్తుంది. దేవర నేపథ్యంలోనే గోవిందిన్నే జన సంద్రంగా మారింది. బంధుమిత్రులతో గ్రామంలోని ఇళ్లు కళకళలాడుతున్నాయి.

# జర్నలిస్టు కృష్ణంరాజుపై చర్యలు తీసుకోండి

### విజయవాడ సిపికి ఎన్డీఏ మహిళా నేతల ఫిర్యాదు

**విజయవాడ,జూన్9 ప్రజావినికిడి:** విజయవాడ పోలీసు కమిషనర్‌ని ఎన్డీఏ కూటమి మహిళా నేతలు సోమవారం కలిశారు. సీనియర్ జర్నలిస్ట్ కృష్ణంరాజుపై సీపీకి ఫిర్యాదు చేశారు. రాజధాని అమరావతి ప్రాంతంలోని మహిళలను అభ్యతరకరంగా ధూషించిన కృష్ణంరాజుని వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ సీపీకి వినతి పత్రం ఇచ్చారు. సీపీని కలిసిన వారిలో టీడీపీ ఏపీ తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు ఆషా, బీజేపీ మహిళా నాయకురాలు బొడ్డు నాగలక్ష్మి, జనసేన నుంచి రవి సౌజన్య, కూటమి మహిళా నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా కూటమి మహిళా నేతలు మీడియాతో మాట్లాడారు. రాజధాని మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజుని వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు. రైతులు చేసిన త్యాగానికి ఈ రోజు కృష్ణంరాజు, కొమ్మినేని మాటలు చాలా దారుణంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సాక్షి డిబేట్‌లో రాజధాని అమరావతి మహిళల గురించి అభ్యతరకరంగా మాట్లాడారని వాపోయారు. కృష్ణంరాజు, కొమ్మినేని అలా మాట్లాడటం సరికాదని చెప్పారు. సాక్షి మీడియాకి మొదటి నుంచి రాజధాని అమరావతిపై ఒక చిన్న చూపు ఉందని మండిపడ్డారు. రైతులు చేసిన త్యాగం మరువకూడదని చెప్పుకొచ్చారు కూటమి మహిళా నేతలు. ఆ రాజధాని ప్రాంతంలోనే వైఎస్ భారతిరెడ్డి కూడా ఉన్నారని.. ఇప్పటి వరకు సాక్షి మీడియా ఎందుకు ఖండించలేదని కూటమి మహిళా నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలోని మహిళల గురించి ఈ విధంగా మాట్లాడటం దారుణమని అన్నారు. ఇప్పటికే కొమ్మినేనిని అరెస్టు చేశారని..కృష్ణంరాజుని కూడా వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణంరాజుని వెంటనే అరెస్ట్ చేస్తామని విజయవాడ పోలీసు కమిషనర్ అన్నారని తెలిపారు. జగన్ తమ రాజధానిలో మీ భార్య, పిల్లలు కూడా ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకోని మాట్లాడాలని అన్నారు. జగన్ ఎలా మాట్లాడాలో మంత్రి లోకేష్‌ని చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. సాక్షి మీడియా చైర్మన్‌గా వ్యవహారిస్తున్న భారతిరెడ్డి ఇప్పటివరకు ఈ విషయంపై ఎందుకు స్పందించడం లేదని కూటమి మహిళా నేతలు ప్రశ్నల వర్షం కురిపించారు.

# ప్రైవేట్ స్కూళ్లలో ప్రతిదీ వ్యాపారమే

### అధిక ధరలకు పుస్తకాలు, డ్రెస్సులు -ఆందోళనలు వస్తున్నా పట్టించుకోని అధికారులు

**విజయవాడజూన్9 ప్రజావినికిడి:**ప్రైవేట్ స్కూళ్లతో పాటు కార్పోరేట్ స్కూళ్లలో ప్రతిదీ వ్యాపారంగానే మారింది. ఫీజుల భారమే అనుకుంటే పుస్తకాలు, డ్రెస్సులు, పెన్నులు, పెన్సిళ్లు అన్నీకూడా వ్యాపర వస్తువులుగా మారాయి. భుత్వ నిబంధనల ప్రకారం గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రభుత్వ పాఠ్యపుస్తకాల్లోని పాఠ్యాంశాలను మాత్రమే బోధించాలి. దీనికి సంబంధించి వారి విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఎంఇఒ కార్యాలయం ద్వారా పాఠ్యపుస్తకాలు తెప్పించుకోవాలి. ఆ రేట్లకే విద్యార్థులకు పుస్తకాలను ఇవ్వాలి. నోటు- పుస్తకాలు విద్యార్థుల అవసరాన్ని బట్టి తల్లిదండ్రులు సమకూర్చుకోవాల్సి ఉంటు-ంది. అయితే పాఠ్య పుస్తకాలు, నోటు- పుస్తకాలు విక్రయాల్లో ప్రయివేటు- పాఠశాలల యాజమాన్యాల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అడ్డగోలుగా డబ్బులు వసూలు చేసి వ్యాపారం చేస్తున్నాయి. పుస్తకాల కొనుగోలు ధరల కంటే రెట్టింపు వసూలు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం నోరు మెదపడం లేదు. ప్రభుత్వ ధరల ప్రకారం ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాల ధరలు రూ.280 నుంచి 700 వరకు ఉన్నాయి. వీటికి తోడు అదనంగా నోటు పుస్తకాలు కొనుగోలు చేయాల్సి ఉంది. పెద్ద తరగతులకు నోటు పుస్తకాల ఖర్చు కాస్త ఎక్కువగా ఉంటుందనుకున్నా గరిష్టంగా రూ.1500 మించి ఉండదు. అన్నీ కలిపి పదో తరగతికి కూడా రూ.2 వేలతో పుస్తకాల ఖర్చు సరిపోవాల్సి ఉంది. అయితే



ప్రయివేటు- పాఠశాలలు ఇష్టానుసారంగా పుస్తకాల ధరల మోత

మోగిస్తున్నాయి. ఎల్‌కెజి, యుకెజి తరగతులకే రూ.3 వేలకు పైగా వసూలు చేస్తున్నాయి. పెద్ద తరగతులకు రూ.5 వేల నుంచి రూ.12 వేల వరకు వసూలు చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. ఇక హైదరాబాద్, విజయవాడ, విశ్వాఖ పట్టణాల్లో కేంబ్రిడ్స్ తరహా స్కూళ్లలో
పుస్తకాలకే ఒక్కో విద్యార్థిపై సంవత్సరానికి కనీస్ 25 వేలు ఖర్చు పెట్టాల్సిం వస్తోంది. తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలన్న విద్యార్థుల తల్లిదండ్రుల ఒకే ఒక్క ఆశ కార్పొరేట్, ప్రయివేటు పాఠశాలలకు ఆదాయం తెచ్చి పెడుతోంది. తల్లిదండ్రుల నుంచి పాఠశాలల యాజమాన్యాలు వేలకు వేలు ఫీజుల భారం మోపుతున్నాయి. అడ్మిషన్ ఫీజు, బిల్డింగ్ ఫీజు, కంప్యూటర్ ల్యాబ్, ట్యూషన్, స్పోర్ట్స్, స్పెషల్ డేస్, కమ్యూనికేషన్ ప్రోగ్రాం ఫీజులంటూ ఇప్పటికే వేలాది రూపాయలు వసూలు చేస్తున్న యాజమాన్యాలు మళ్లీ పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫారం, షూ, టీ-షర్ట్ అంటూ అందినకాడికి దోచుకుంటున్నాయి. నిబంధలకు విరుద్ధంగా యూనిఫాం, టై, బెల్టు, బ్యాడ్జీ, షూ ఇలా అన్నీ తమ దగ్గరే కొనుగోలు చేసి తీరాల్సిందేనంటూ ప్రయివేటు-, కార్పొరేట్ విద్యాసంస్థలు ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి. స్కూళ్లలో మౌలిక వసతుల లేమి, విద్యార్థులకు సరిపడా ఆటస్థలాలు లేవు. తరగతి గదుల కొరత ఉంది. అయినప్పటికీ, అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదు. అరకొర వసతులతో పాఠశాలలు నిర్వహిస్తున్నా, ఫీజుల వసూళ్లలో మాత్రం పోటీపడి మరి వసూలు చేస్తున్నారు. ఇది చాలదన్నట్లు- పుస్తకాల దోపిడీ అదనంగా ఉంటోంది. తమ పిల్లల్ని ఎక్కడ వేధిస్తారోననే భయంతో తల్లిదండ్రులూ ప్రశ్నించడం మానేశారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో పుస్తకాలు, ఇతర సామగ్రి విక్రయాలపై విద్యార్థి సంఘాలు ఏటా ఆందోళనలు చేస్తూనే ఉన్నాయి. అయితే దోపిడీని అరికట్టే చర్యలు మాత్రం జిల్లాలో ఎక్కడా కానరావడం లేదు. అధికారుల తీరు కూడా ఇందుకు కారణంగా చూడాలి. కఠిన నిబంధలు ఉంటే తప్ప వీటిని కట్టడి చేయలేమని విద్యార్థి సంఘాలు వాపోతున్నాయి.

# 70 ఏళ్ల వృద్ధుడైన కొమ్మినేనిని అరెస్ట్ చేయడం కక్షసాధింపులకు పరాకాష్ఠ: జగన్

**అమరావతిజూన్9 ప్రజావినికిడి:**
సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టుపై వైసీపీ అధినేత జగన్ తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, భిన్నాభిప్రాయాలను అణచివేస్తోందని మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతమని విమర్శలు గుప్పించారు. కొమ్మినేని అరెస్టు ఈ కోవలో జరిగిన కక్ష సాధింపు చర్యేనని పేర్కొన్నారు. ఈ మేరకు జగన్ ట్వీట్ చేశారు.“ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయింది. ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం ఖూనీ అయిపోతున్నాయి. ప్రజలు, ప్రజాస్వామ్యవాదుల్ని, మేధావుల్ని, జర్నలిస్టుల్ని భయకంపితుల్ని చేస్తున్నారు. ఏడాది కాలంగా చంద్రబాబు గారు చేస్తున్న అరాచకపు, అన్యాయ పాలనపై ప్రజల తరఫున వీరెవ్వరూ గొంతెత్తకుండా, ఏడాది తన దుర్మార్గపు పాలన, తన మోసాలు, తన అవినీతి, తన వైఫల్యాలపై స్వరం వినిపించకుండా చంద్రబాబుగారు తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అణచివేయడానికి యత్నిస్తున్నారు. తాను చేయని వ్యాఖ్యలకు 70 ఏళ్ల వృద్ధుడైన, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుగారిని అరెస్టు చేసి కక్షసాధింపుల విష



సంస్కృతిని పతాక స్థాయికి తీసుకెళ్లారు. సహజంగా ఒక డిబేట్ జరిగేటప్పుడు, వక్తలు మాట్లాడే మాటలకు, యాంకర్‌కు ఏం సంబంధం? సహజంగానే ఓ డిబేట్‌లో వక్తలు కొందరు అనుకూలంగానూ, కొందరు వ్యతిరేకంగానూ మాట్లాడుతూ ఉంటారు. కొన్ని టీవీ ఛానళ్లలో వ్యక్తిత్వాలను హననం చేస్తూ చాలామంది గెస్టులు మాట్లాడిన సందర్భాలు గతంలో మనం చూడలేదా? ఇప్పటికీ కొనసాగడం లేదా? ప్రజల తరఫున మీడియా నిలవకూడదని, చంద్రబాబుగారు చేసిన తప్పులను ప్రశ్నించకూడదని ఒక పథకం ప్రకారం లేని వాటిని ఆపాదిస్తూ, టాపిక్‌లను డైవర్ట్ చేస్తూ, వక్రీకరిస్తూ, సాక్షి మీడియాపైనా దాడులు చేయిస్తున్నారు. కొమ్మినేనిగారిపై చంద్రబాబు కక్ష కట్టడం ఇది తొలిసారికాదు. గతంలోనే ఆయన ఉద్యోగాన్ని ఊడగొట్టాడు. ఆయన నిష్పక్షపాతంగా డిబేట్లు చేయడం తట్టుకోలేక 2014-19 మధ్య ఆ ఛానల్‌పై ( గతంలో, సాక్షి కాదు) ఆంక్షలు విధించారు. ఇప్పుడుకూడా తనకు మద్దతుగా లేవన్న కారణంతో ఆయా ఛానళ్లను నియంత్రిస్తూ కక్షసాధిస్తున్నారు.
కొమ్మినేని గారి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. చంద్రబాబుగారూ.. ప్రజలు మీకు ఇచ్చిన అధికారం ఐదేళ్లే. అందులో ఏడాది గడిచిపోయింది. నాలుగేళ్ల తర్వాత మీరు చేసిన అన్యాయాలు, అక్రమాలు, అధికార దుర్వినియోగానికి ప్రజలకు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని, చేసిన తప్పులకు బాధ్యత వహించాల్సి ఉంటుందని గుర్తుపెట్టుకోండి. చెడు సంప్రదాయాలకు నాందిపలుకుతూ ఇవాళ ఏది విత్తుతారో, రేపు అదే పండుతుంది, అది రెండింతలవుతుందని మర్చిపోకండి” అంటూ జగన్ హెచ్చరించారు.

# కొత్తగా విధించిన 10శాతం సుంకాన్ని తగ్గించాలి

## అమెరికాతో చర్చల సందర్భంగా భారత్ డిమాండ్

న్యూఢిల్లీ,**జూన్9 ప్రజావినికిడి::** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్ని దేశాల దిగుమతులపై 10 శాతం బేస్‌లైన్ టారిఫ్ విధించాడు.. ఈ నేపథ్యంలో జులై 9వ తేదీ నాటికి ఈ పన్నులు అమలులోకి వస్తాని ఏప్రిల్ 2వ తేదీన యూఎస్ ప్రెసిడెంట్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో న్యూఢిల్లీ- వాషింగ్టన్ మధ్య వాణిజ్య ఒప్పందం కొనసాగుతుంది. జూన్ 4వ తేదీన అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఢిల్లీకి చేరుకుంది. ఒప్పందాల అంశంపై రెండు దేశాల మధ్య

ఐదోసారి ముఖాముఖి చర్చలు జరిగాయి. ఇక, ఈ సందర్భంగా అమెరికా కొత్తగా విధించిన 10 శాతం బేస్‌లైన్ సుంకాన్ని తొలగించడమే కాకుండా.. జులై 9 నుంచి ప్రతిపాదిత 16 శాతం అదనపు సుంకాన్ని కూడా అమలు చేయకూడదని భారత్ డిమాండ్ చేసింది. అమెరికా ఈ సుంకాలను తొలగించకపోతే, అమెరికన్ వస్తువులపై ప్రతీకార సుంకాలను కొనసాగించే హక్కు కూడా తమకు ఉంటు-ందని ఈ సమావేశంలో భారత ప్రతినిధులు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు ఉంచారు. అలాగే, జూన్ 10వ తేదీన కూడా ఢిల్లీలో మరోసారి భారత ప్రతినిధులతో ఈ బృందం సమావేశం కానుంది. కాగా, ఇరు దేశాల మధ్య ఒప్పందాలపై ఒక సీనియర్ అధికారి మాట్లాడుతూ.. అమెరికా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని అన్నారు. ఇటువంటి పరిస్థితిలో, ఏదైనా ఒప్పందం సమతుల్యంగా, ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండాలి అని సూచించారు. అమెరికా కూడా ప్రతిస్పందిస్తే, యూఎస్ వస్తువులకు తన మార్కెట్‌ను మరింతగా తెరవడానికి సిద్ధంగా ఉన్నామని భారత్ సూచించింది.. మా వాణిజ్యం పోటీ-తత్వం కాదు, పరిపూరకమైందని సదరు అధికారి తెలిపారు.


# సరికొత్త విజన్ తో స్వర్ణాంధ్ర

## స్వర్ణాంధ్ర కార్యాలయాలను ప్రారంభించిన చంద్రబాబు



ప్రపంచంలో యువత ఎక్కువగా ఉన్న దేశం ఇండియా అని అన్నారు. బ్రాండింగ్ అనేది ఇప్పుడు చాలా ముఖ్యమని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో స్వచ్ఛాంధ్రను అమలు చేస్తున్నామని తెలిపారు. డీప్ టెక్‌తో టెక్నలజీ బాగా పెరిగిందన్నారు. వాట్సప్ గవర్నెన్స్‌తో ఆన్‌లైన్ సేవలు అందుతున్నాయని తెలిపారు. రెండు నెలల్లో అన్ని సర్వీస్‌లు వాట్సప్‌లో ఉంటాయని వెల్లడించారు. రాబోయే రోజుల్లో డేటా నాలెడ్జ్, టూల్స్ అన్ని రెడీగా ఉంటాయని అన్నారు. టెక్నాలజీ అనేదీ ఫ్యాషన్ కాదు.. గేమ్ ఛేంజర్ అని తెలిపారు. పేదరికం లేని ఏపీని తయారు చేస్తామని.. అందుకే పీ4 కార్యక్రమం తీసుకువచ్చామని అన్నారు. ఆదాయం పెరగాలని ఆరోగ్యం, ఆనందం ఉండాలని ఆకాంక్షించారు. 26 జిల్లాల్లో యాక్షన్ ప్లాన్ విజన్ డాక్యుమెంట్ తయారైనట్లు- తెలిపారు. 26 జిల్లాల్లో రోడ్ మ్యాప్ మండలాల వారీగా కూడా యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధమైనట్లు- చెప్పారు. కొన్ని నియోజకవర్గాల్లో పరిస్థితి ఒక్కోలా ఉంటుందన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో వ్యవసాయం తక్కువ, ఉద్యానవన పంటలు ఎక్కువ ఉంటాయన్నారు. మరొకొన్ని జిల్లాల్లో ఆక్వా, డైరీ ఇలా అందుబాటు-లో ఉన్న వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతీ నియోజకవర్గంలో అనుకూలమైన సర్వీస్ సెక్టార్‌కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హాస్పిటల్, టూరిజం ఇలా అన్ని రంగాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. సేవారంగం నుంచి మనకు 6.3 శాతం ఆదాయమే వస్తోందని, దానిని విస్తరిస్తే ఆదాయం పెరుగుతుందని తెలిపారు. టె-క్నాలజీ అనేది గేమ్ ఛేంజర్. భవిష్యత్‌లో అదే కీలకం. భవిష్యత్‌లో యుద్ధాలు కూడా డ్రోన్లతోనే జరుగుతాయి. ఈ నెలలోనే తల్లికి వందనం అమలు చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తాం. దీపం-2 కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తాం. 21 దేవాలయాల్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశాం. సంక్షేమం, అభివృద్ధిని సమతూకం చేసుకుంటూ ముందుకెళ్తున్నాం. విధ్వంసం నుంచి అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని ప్రజలకు హామీ ఇచ్చాం. పీ-4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం. అభివృద్ధి అనేది అన్ని ప్రాంతాల్లో సమాంతరంగా జరగాలి. తలసరి ఆదాయంలో విశాఖ ముందుంటే.. శ్రీకాకుళం వెనకబడింది. తలసరి ఆదాయాన్ని ఏటా బెంచ్‌మార్క్ కింద సమీక్ష చేస్తాం. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ప్రాజెక్టు సకాలంలో పూర్తి కాకపోవడం వల్ల డయాఫ్రం వాల్ ఖర్చు రెండున్నర రెట్లు పెరిగింది. అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు. విశాఖను ముంబయిలా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నాం. విశాఖ నగరానికి అనేక పరిశ్రమలు, ఐటీ- సంస్థలు వస్తున్నాయి. విశాఖ రైల్వే జోన్ పనులు ప్రారంభం అవుతున్నాయి. పోలవరం-బనకచర్ల అనుసంధానం చేస్తాం. తిరుపతిని కూడా అనేక విధాలుగా అభివృద్ధి చేస్తాం. ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా కూటమి నేతలు ప్రయత్నించాలి. క్షేత్ర స్థాయిలో చూస్తేనే ప్రాజెక్టు పరిస్థితి ఏంటో తెలుస్తుందని చంద్రబాబు అన్నారు.

# శుభాన్షు శుక్లా అంతరిక్ష యాత్ర రేపటికి వాయిదా



న్యూఢిల్లీ : భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా అంతరిక్ష యాత్ర వాయిదా పడింది. అమెరికా ప్రైవేట్ స్పేస్ సంస్థ యాక్సియం చేపడుతున్న మానవ సహిత అంతరిక్ష ప్రయోగం ఎఎక్స్4 మిషన్ 11వ తేదీకి వాయిదా పడింది. అమెరికాలోని కెనడీ స్పేస్ సెంటర్ నుంచి బుధవారంనాడు సాయంత్రం 5.30గంటలకు నింగిలోకి దూసుకెళ్తుందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ వెల్లడించింది. మంగళవారం సాయంత్రం 5.52గంటలకు జరగాల్సిన ఈ ప్ర యోగం వాతావర ణం అనుకూలించని కారణంగా బుధవారానికి వాయిదా ప డ్డట్లు ఇస్రో తెలిపిం ది. స్పేస్‌ఎక్స్ ఫా ల్కన్ 9 రాకెట్ ద్వా రా శుభాన్షు అంతర్జాతీయ అంతరిక్ష కేం ద్రానికి(ఐఎస్ఎస్) వెళ్లనున్నారు. తద్వారా 41 ఏళ్ల తర్వాత రోదసీ యాత్ర చేయనున్న రెం డో భారతీయుడిగా రికార్డు సృష్టించనున్నారు. ఇంతకు ముందు రాకేశ్ శర్మ , రష్యా సహకారంతో అంతరిక్షయా నం చేసిన సంగతి తెలిసిందే. రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లి 8 రోజులుండి తిరిగి వచ్చారు. రాకేశ్ శర్మను శుభా న్షు తన స్ఫూర్తి ప్రదాతగా భావిస్తుంటారు.శుభాన్షుతోపాటు పోలండ్, హంగరీకి చెందిన కమాండర్ పెగ్గీ విట్స న్, మిషనల్ స్పెషలిస్టులు టివోర్ కపూ, స్లావోజ్ ఉజ్‌నాన్‌స్కీవిస్నీవెక్సీ బయలుదేరుతున్నారు. ఈ మిషన్‌కు శుభా న్షు శుక్లా పైలట్‌గా వ్యవహరింబోతున్నారు. నాసా సహకారంతో ఐఎస్ఎస్‌లో వివిధ శాస్త్రీయ పరిశోధనలు చేయనున్నారు. అంతరిక్ష కేంద్రం లో కనీసం రెండు వారాల పాటు ఉంటారు. తిరిగి ఎప్పు డు వచ్చేది ఇంకా షెడ్యూల్ నిర్ణయం కాలేదు. అంతరిక్ష కేంద్రంలో వివిధ ప్రపంచ సంస్థల నుంచి దాదాపు 60 వివిధ అంతరిక్ష పరిశోధనప్రయోగాలు చేయనున్నారు.యాక్సియమ్ స్పేస్ సంస్థ సహకారంతో ఇస్రో ఈ ప్రయోగానికి రూ. 550 కోట్లు ఖర్చు పెడుతోంది. భారత్‌కు సంబంధించి ఎనిమిది ప్రయోగాలను శుక్లా చేపట్టనున్నారు. నిజానికి మే 29 నే ఈ ప్రయోగం జరగాల్సి ఉండగా వాయిదా పడింది. తొలుత ఈ ప్రయోగాన్ని జూన్ 8 వ తేదీకి వాయిదా వేశారు. ఆ తర్వాత ఈ ప్రయోగం బుధవారానికి వాయిదా పడింది. ప్రయోగానికి ముందు సన్నాహాల్లో చిన్న సాంకేతిక సమస్యను గుర్తించడంతో మిషన్‌ను వాయిదా వేసినట్టు యాక్సియమ్ స్పేస్, నాసా సంయుక్తంగా ప్రకటించాయి.

# కొత్తగా వెయ్యి అంగన్‌వాడీల నిర్మాణం

### అంగన్‌వాడీల్లో చిన్నారుల ప్రవేశం

### జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకోవాలి

### మంత్రి సీతక్క ఆదేశాలు



హైదరాబాద్:**జూన్9 ప్రజావినికిడి:**
అంగన్వాడీలు ఈనెల 11న తెరుచుకోనున్నాయని, అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండని కలెక్టర్లకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండని సూచించారు. కొత్తగా వెయ్యి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నామని, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యునిఫామ్‌లను మహిళా సంఘాలచే కుట్టిస్తున్నామని, పాఠశాల తెరిచే రోజు విద్యార్థులందరికి యునిఫామ్‌లు పంపిణీ చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. సచివాలయంలో మంత్రి సీతక్క, సీఎస్ రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళా సంఘాలచే సోలార్ ప్లాంట్స్‌పెట్రోల్ బంక్స్ ఏర్పాటు-, నూతన మహిళ సభ్యుల గుర్తింపు, కిశోర బాలికలు-దివ్యాంగులు-వయోధిక మహిళా సంఘాల ఏర్పాటు-, ఇందిరమ్మ మహిళా శక్తి భవనాల నిర్మాణ పనుల పురోగతి, మహిళా సంఘాలచే ప్రభుత్వ పాఠశాలల స్కూల్ యునిఫామ్‌ల సరఫరా తదితర అంశాలపై మంత్రి సీతక్క సమీక్ష నిర్వహిచారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్షంతో కలెక్టర్లు పనిచేయాలి. తెలంగాణ రైజింగ్ 2047 సాకారం కావాలంటే మహిళా సంఘాలను బలోపేతం చేయాలి. మహిళా సంఘాలచే సోలార్ ఎ÷-లాంట్లు-, పెట్రోల్ బంకులు ఏర్పాటు- చేయించేలా కలెక్టర్లు కృషి చేయాలి. అక్టోబర్ 2న సోలర్ ఎ÷-లాంట్లు- ప్రారంభించే లక్ష్యంతో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి. ఇప్పటికే జిల్లాల వారిగా సోలార్ ఇనస్టాలేషన్ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. వారితో సమన్వయం చేసుకుని సోలార్ ఎ÷-లాంట్ల పనులు ప్రారంభించాలని అన్నారు. '22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణ పనులను నవంబర్ లోపు పూర్తి చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు పేద పిల్లలు వస్తారు. అంగన్వాడీలు, ప్రభుత్వ బడులు బాగుంటేనే తెలంగాణ బాగుంటు-ంది. వాటి ప్రభావం తెలంగాణ భవిష్యత్తు మీద ఉంటుంది. కాబట్టి వాటిపై స్పెషల్ ఫోకస్ పెట్టండి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యునిఫామ్‌లను మహిళా సంఘాలచే కుట్టిస్తున్నాము. ఈ విద్యా సంవ్సరానికి సంబంధించి 90 శాతం యునిఫామ్ కుట్టు- పనులు పూర్తయ్యాయి. పాఠశాల తెరిచే రోజు విద్యార్థులందరికి యునిఫామ్‌లను పంపిణి చేస్తాం. గతంలో స్కూల్లు స్టార్ట్ అయిన ఆరు నెలల తర్వాత యునిఫామ్‌లు అందేవి. అంగన్వాడీలు ఈనెల 11న తెరుచుకోనున్నాయి. అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండి. ప్రైవేటు-, ప్లే స్కూల్లకు దీటు-గా అంగన్వాడీలను తీర్చిదిద్దండి. శిథిలావస్తలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండి. కొత్తగా వేయి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నాం, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండి' అని మంత్రి కలెక్టర్లకు సూచించారు. అత్యంత పేదరికంలో ఉన్నవాళ్లు, మారుమూల ప్రాంత మహిళలు, ఎస్టీ మహిళలు ఇంకా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ)ల్లో తక్కువగా ఉన్నారు. ప్రైవేటు- వడ్డీ వ్యాపారుల చేతిలో పేదల మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. అందుకే అర్హులైన ప్రతి మహిళా ఎస్‌హెచ్‌జీలో ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. దివ్యాంగుల ధృవీకరణ పత్రాల కోసం 38 ఆసుపత్రుల్లో పరీక్షలు నిర్వహిస్తున్నాం. సకాలంలో దివ్యాంగులకు ధృవీకరణ పత్రాలు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి' అని మంత్రి సీతక్క కలెక్టర్లను ఆదేశించారు.

# సిఎం రేవంత్‌ను కలిసిన అడ్లూరి, రామచంద్రనాయక్





హైదరాబాద్,**జూన్9 ప్రజావినికిడి:**
కొత్తగా రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడ్లూరి లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు మంత్రిర్గంలో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కూడా అఆయనను అభినందించారు. అడ్లూరి ధర్మపురి నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. అలాగే శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా నియమితులైన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు ఉన్నత పదవిలో అవాకాం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. .

# సుదర్శన్ రెడ్డి అనుచరుల రాజీనామా

### నేడు బోధన్ బంద్‌కు పిలుపు

బోధన్,**జూన్9 ప్రజావినికిడి:**నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మధ్య భగ్గుమంటున్నారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడంతో సుదర్శన్ రెడ్డి అనుచరులు ఆందోళనకు దిగారు. బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీ, పదవులకు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. మంగళవారం బోధన్ బందుకు కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. సుదర్శన్ రెడ్డి అనుచరులు రాజీనామా పత్రాలను టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అందజేయడానికి హైదరాబాద్ కు బయలుదేరారు. సీనియర్లను కాదని కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులు ఇచ్చారని సుదర్శన్ రెడ్డి అనుచరులు మండిపడుతున్నారు. లోకల్ బాడీ ఎన్నికలలోపు సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకపోతే బోధన్, నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని సుదర్శన్ రెడ్డి అనుచరులు హెచ్చరించారు.

# సిఎం పదవిని తాకట్టు పెట్టిన రేవంత్

### రాహుల్, రేవంత్ మాటలను నమ్మి మోసపోయిన జనం -బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు

హైదరాబాద్:**జూన్9 ప్రజావినికిడి:** లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాటలు నమ్మి రాష్ట్ర ప్రజలు మోసపోయారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. 11 ఏళ్ల నరేంద్ర మోడీ పాలన, రేవంత్ రెడ్డి 18 నెలల పాలన బేరీజు వేస్తే.. తెలంగాణ సీఎం పాలన ఏందో తెలుస్తుందన్నారు. రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటున్నారని, ముఖ్యమంత్రి పదవిని రాహుల్ గాంధీ దగ్గర తాకట్టు పెట్టారని విమర్శించారు. బీజేపీ భరోసా కార్యక్రమంకి వందల మంది సమస్యలు పట్టుకొని వస్తున్నారని, లంచం ఇస్తే కానీ పనులు జరుగుతలేవని చెబుతున్నారని లక్ష్మణ్ మండిపడ్డారు. సోమవారం నాంపల్లి బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. 'ప్రధాని నరేంద్ర మోడీ భారత దేశాన్ని అగ్ర రాజ్యాల సరసన చేర్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో 4వ స్థానానికి తెచ్చారు. రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారు. 11 ఏళ్ల మోడీ పాలన, రేవంత్ 18 నెలల పాలన బేరీజు వేస్తే.. రేవంత్ పాలన ఏందో తెలుస్తుంది. రాహుల్ గాంధీని కలవడానికి 45 సార్లు ఢిల్లీకి రేవంత్ వెళ్ళారు. రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటు-న్నారు. ముఖ్యమంత్రి పదవిని రాహుల్ దగ్గర తాకట్టు-పెట్టారు. తెలంగాణ నుండి డిల్లీకి మూటలు మోస్తున్నారు. రాహుల్ రాయబారివా లేదా తెలంగాణకు జవాబుదారివా రేవంత్. బీజేపీ భరోసా కార్యక్రమంకి వందల మంది సమస్యలు పట్టుకొని వస్తున్నారు, లంచం ఇస్తే కానీ పనులు జరుగుతలేవని చెబుతున్నారు. ఈ రోజు కలెక్టర్లు, అధికారులు, మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడాను. పనులు జరుగుతాయని మంత్రి హామీ ఇచ్చారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ చెప్పారు.

# శిక్షణలో భాగంగా ఐఏఎస్ అధికారులు



భూపాలపల్లి/**జూన్9 ప్రజావినికిడి:**
2024 బ్యాచ్ సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారుల బృందం జయశంకర్ భూపాలపల్లి జిల్లా సందర్శనకు వస్తున్న సందర్భంగా పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలని సోమవారం ఇంచార్జ్ కలెక్టర్ టీఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. డా. ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో, 2024 బ్యాచ్‌కు చెందిన తెలంగాణ క్యాడర్ ఐఏఎస్ అధికారులు శిక్షణలో భాగంగా ఐదుగురు అధికారులు 2025 మే 5వ తేదీ నుండి జూన్ 22వ తేదీ వరకు శిక్షణలో ఉన్నారని అట్టి శిక్షణ లో భాగంగా మన జిల్లాలో ఈ నెల 11, 12 తేదీల్లో మన జిల్లాకు రానున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో 2025 జూన్ 9వ తేదీ నుండి 14వ తేదీ వరకు తెలంగాణ దర్శన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

**సందర్శనలు ప్రదేశాలు**

పాండవుల గుట్ట,సింగరేణి బొగ్గు గనులు (ఓపెన్ కాస్ట్ అండర్‌గ్రౌండ్), ఎన్టీపీపి, శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం, కాళేశ్వరం

ఇరిగేషన్ ప్రాజెక్టు, కావల్ వన్యప్రాణి సంరక్షణ ప్రాంతం,జన్నారం పునరావాస గ్రామాలు,
ఎస్‌ఆర్‌ఎస్‌పీ, నిజామాబాద్,
బాసర ఆలయం ఐఐఐటి బాసర ఉన్నాయి.

ఈ సందర్భంగా డా. కందుకూరి ఉషారాణి, కోర్సు డైరెక్టర్ వి. శ్రీనివాస్, నోడల్ అధికారులు శిక్షణార్థులతో పాటు పర్యటనలో పాల్గొంటారని తెలిపారు. పోలీస్, సింగరేణి జనరల్ మేనేజర్, చీఫ్ ఇంజనీర్, కెటిపిపి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సి ఏ డి ఇరిగేషన్ డివిజన్, మహదేవ్‌పూర్ కార్యనిర్వహణాధికారి, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాలయం, కాళేశ్వరం, మేనేజర్, హరిత హెూటల్, కాళేశ్వరం, తహశీల్దార్లు రేగొండ, భూపాలపల్లి మహదేవపూర్ అధికారుల పర్యటనకు అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖాధికారులకు ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్ సూచించారు

ఈ కార్యక్రమం కింద అధికారులు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పలు పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలను సందర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే అధికారులు సౌరభ్ శర్మ, భద్రాద్రి కొత్తగూడెం, సలోని ఛబ్రా, ఆదిలాబాద్,
హర్ష చౌదరి, వికారాబాద్,
కెరోలిన్ చింగ్తియనమావి, నిజామాబాద్,
కోయ్యాడ ప్రణయ్ కుమార్, నారాయణపేట.

# చీరలో నభా వయ్యారాలు.. సో బ్యూటీఫుల్!





ట్రెడిషనల్ లుక్‌లో నభా నటేశ్ మెరిసిపోయింది. సోషల్ మీడియాలో షేర్ చేసిన లేటెస్ట్ ఫోటోషూట్‌లో ఆమె బంగారు రంగు చీర, ఎర్ర మెరూన్ బ్లౌజ్‌తో చక్కగా అలరిస్తోంది. అరుణోదయ కాంతుల్లో సన్నివేశాలుగా కనిపించే ఈ ఫోటోలు ఇప్పుడు అభిమానుల మనసులను గెలుచుకుంటున్నాయి. రెట్రో టచ్‌తో మిళితమైన ఈ లుక్‌తో నభా అందాలను కొత్తగా ఆవిష్కరించింది. ఓ గది మూలలో కూర్చుని పుస్తకం చదివే ఫోటో, మరోక ఫోటోలో బెడ్ పక్కన మెల్లగా తలవంచిన స్టైల్%%% ఇలా ప్రతి క్షణాన్ని ఒక సంగీత తరంగంలా రూపొందించింది నభా. ఈ ఫొటోలు ఫోటోగ్రాఫీ పరంగానూ, స్టైలింగ్ పరంగానూ కొత్తగా అనిపిస్తున్నాయి. అంతేకాదు, ఈ లుక్‌కి బ్యాగ్రౌండ్‌లో ప్లే అయిన ఏఆర్ రెహ్మాన్ సంగీతం కలవలిసి మరింత మాయాజాలంగా చేసింది. ఈ లుక్ మాములుగా లేదు నభా నటేశ్ తెలుగులో 'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో హిట్ అందుకున్నా, ఆ తరువాత వరుస విజయాల్ని అందుకోలేకపోయింది. ఒకింత గ్యాప్ తర్వాత మళ్లీ 'స్వయంభు' సినిమాతో రీ ఎంట్రీ ఇస్తోంది. 'స్వయంభు'లో నిఖిల్ సరసన యాక్షన్ పీరియాడిక్ డ్రామాలో కనిపించనుంది. ఇక 'డార్లింగ్' మూవీకి సంబంధించి ఇప్పటికే గ్లామర్ షాట్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. నభా నటేశ్ నటనపై నమ్మకంతో పాటు, తన ఫిజికల్ లుక్స్‌పైన కూడా బాగా ఫోకస్ పెట్టింది. రెగ్యులర్‌గా జిమ్ చేస్తూ తన ఫిట్‌నెస్‌ను మెయింటైన్ చేస్తోంది. అదే సమయంలో ఫోటోషూట్ల ద్వారా సోషల్ మీడియాలో ఆకర్షణీయమైన ముద్ర వేసుకుంటోంది. తాజాగా వచ్చిన ఈ ట్రెడిషనల్ సిరీస్ కూడా ఆమె ఇమేజ్‌కి కొత్త అర్థం చేకూర్చేలా మారింది ఈ ఫోటోలపై అభిమానుల నుంచి భారీ స్పందన లభిస్తోంది. ట్రెడిషనల్ లుక్స్‌లోనూ ఎంత అందంగా కనిపించవచ్చో నభా మరోసారి నిరూపించిందంటూ, అభిమానుల నుంచి మెచ్చుకునే కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# జూన్ 13న థియేటర్స్ లో సత్యరాజ్ నటించిన క్రైమ్ థ్రిల్లర్ "కట్టప్ప జడ్జిమెంట్"..!!



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** అపోలో ప్రొడక్షన్స్ పతాకంపై రావూరి వెంకట స్వామి నిర్మాతగా బాహుబలి కట్టప్ప సత్యరాజ్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం "కట్టప్ప జడ్జిమెంట్". తీర్పుగల్ విర్కపడుమ్ తమిళ చిత్రాన్ని తెలుగులో కట్టప్ప జడ్జిమెంట్ పేరుతో తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు నిర్మాత వెంకట స్వామి. బాహుబలి కట్టప్ప అంటే తెలుగులో తెలియని ప్రేక్షకులు వుండరు. అంతలాఎడతెగని అనుబంధం ఉంది తెలుగులో సత్యరాజ్ కు. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం యు/ఏ సర్టిఫికెట్ అందుకుంది. జూన్ 13న తెలుగులో విడుదల చేయడానికి నిర్మాత ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రత్యర్థి పాత్రలో మధుసూదనరావు అద్భుతంగా నటించారు. పూర్తి మాస్ ఎలిమెంట్స్ తో రూపొందిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది అనడంలో సందేహం లేదు. కట్టప్ప ఏ విషయంలో ఎలాంటి జడ్జిమెంట్ ఇచ్చాడో వెండితెరపై చూసి తెలుసుకోండి. ఈ చిత్రానికి ధెరన్ దర్శకత్వం వహించారు. స్మృతి వెంకట్, సత్యరాజ్,హరీష్ ఉత్తమన్ మధుసూధన్ రావు, రవిప్రసాద్ ప్రధాన పాత్రలు పోషించారు.




# బాలకృష్ణ అఖండ-2 టీజర్ రసం బీభత్సం..!

నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'అఖండ 2' సినిమా టీజర్ సోమవారం విడుదలైంది. బాలకృష్ణ జన్మదినోత్సవం (జూన్ 10) సందర్భంగా చిత్ర యూనిట్ ఈ ప్రత్యేక కానుకను అభిమానులకు అందించింది. ఈ టీజర్ విడుదలైన కొద్దిసేపటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది, అభిమానుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. టీజర్‌లో బాలకృష్ణ తనదైన శైలిలో పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో అదరగొట్టారని, ఆయన లుక్ కూడా అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోందని టాక్ వినిపిస్తోంది. దీనికి తోడు, ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు ప్రాణం పోసిందని, గూస్‌బంప్స్ తెప్పించేలా ఉందని పలువురు ప్రశంసిస్తున్నారు. బాలకృష్ణ చెప్పిన సంభాషణలు, టీజర్‌లోని విజువల్స్ సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. గతంలో బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన 'సింహా', 'లెజెండ్', 'అఖండ' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను అందుకున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా 'అఖండ' చిత్రం సంచలన విజయం సాధించి, బాలకృష్ణ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచింది. ఇప్పుడు అదే విజయవంతమైన కాంబినేషన్‌లో 'అఖండ'కు సీక్వెల్‌గా 'అఖండ 2' తెరకెక్కుతుండటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో సంయుక్త, ఆది పినిశెట్టి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# 'సూపర్ హీరో' చిత్రాలు.. అప్ కమింగ్ ప్రాజెక్టులు



సూపర్ హీరో చిత్రాలకు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. సరిగ్గా హ్యాండిల్ చేస్తే కచ్చితంగా సినీ ప్రియులు ఓ రేంజ్ లో ఆదరిస్తారని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. ఇప్పటికే సూపర్ హీరో కాన్సెప్ట్ తో వచ్చిన వివిధ సినిమాలు నేషనల్ వైడ్ గా కూడా హిట్స్ అయ్యాయి. ఇండియన్ మూవీ లవర్స్ ను ఆకట్టుకున్నాయి. అయితే సూపర్ హీరో కాన్సెప్ట్ తో రూపొందుతున్న సినిమాలు ఇప్పుడు కొన్ని షూటింగ్స్ ను జరుపుకుంటున్నాయి. మరికొన్ని సెట్స్ పైకి త్వరలో వెళ్లనుండగా.. ఇంకా కొన్ని ప్రాజెక్టుల కోసం చర్చలు జరుగుతున్నాయి. అయితే సూపర్ కాన్సెప్ట్ తో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న సినిమాల గురించి ఓ సారి మనం తెలుసుకుందాం. ముందు టాలీవుడ్ సినిమాల విషయానికొస్తే.. యంగ్ హీరో తేజ సజ్జా లీడ్ రోల్ లో డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని సూపర్ హీరో మూవీ మిరాయ్ ను తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఆడియన్స్ లో మంచి అంచనాలు క్రియేట్ చేసుకున్న ఆ సినిమా.. సెప్టెంబర్ 5వ తేదీన వరల్డ్ వైడ్ గా.. పాన్ ఇండియా లెవెల్ లో గ్రాండ్ గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు అట్లీ కాంబినేషన్ లో రూపొందుతున్న మూవీ సూపర్ హీరో కాన్సెప్ట్ తో తెరకెక్కుతోందని కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. భారీ వీఎఫ్ ఎక్స్ వర్క్ తో రూపొందనున్న ఆ సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుందని టాక్. మెగాస్టార్ స్టార్ చిరంజీవి, బింబిసార ఫేమ్ వశిష్ట కాంబోలో రానున్న సోషియో ఫాంటసీ మూవీ విశ్వంభర.. షూటింగ్ ను ఇప్పటికే కంప్లీట్ చేసుకుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతుండగా, సినిమాలో సూపర్ హీరో అంశాలు ఉన్నాయని తెలుస్తోంది. 2025 చివర్లలో మూవీ రిలీజ్ కానుందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. టాలీవుడ్ లో వీటితోపాటు రవితేజ- మ్యాడ్ ఫేమ్ కళ్యాణ్ శంకర్ మూవీ, ప్రశాంత్ వర్మ అధీర, మహాకాళి చిత్రాలు కూడా సూపర్ హీరో కాన్సెప్ట్ తో రూపొందనున్నాయి! మరోవైపు, బాలీవుడ్ లో క్రిష్-4 సూపర్ హీరో కాన్సెప్ట్ తో తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. హృతిక్ రోషన్ లీడ్ రోల్ లో నటిస్తూనే.. దర్శకత్వం వహించనున్నారు. బీ టౌన్ స్టార్ నటుడు అమీర్ ఖాన్ హీరోగా కోలీవుడ్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ఓ సూపర్ హీరో మూవీ తీయనున్నారు. వచ్చే ఏడాది ఆ సినిమా షూటింగ్ స్టార్ట్ కానుంది. శక్తిమాన్ ఫిల్మ్ అడాప్టేషన్ కూడా సూపర్ హీరో కాన్సెప్ట్ తో రానుంది. మొత్తానికి అప్ కమింగ్ సూపర్ హిట్ చిత్రాలు.. ఎలాంటి హిట్స్ అవుతాయో వేచి చూడాలి.

# నితిన్ 'తమ్ముడు'రిలీజ్ డేట్ ఫిక్స్



హీరోనితిన్ నటిస్తున్న తాజా చిత్రం 'తమ్ముడు'. డైరెక్టర్ శ్రీరామ్ వేణు తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో సప్తమీ గౌడ, వర్ష బొల్లమ్మ, లయ కీలక పాత్రలు చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్ గురించి మేకర్స్ అప్డేట్ ఇచ్చారు. ట్రైలర్ అనౌన్స్ మెంట్ వీడియో ను వదిలారు. అందులో ఈ నెల 11న సాయంత్రం 5 గంటలకు ట్రైలర్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమా జూలై 4 థియేటర్లలో విడుదల కానుంది. కాగా, నితిన్ లాస్ట్ మూవీ 'రాబిన్ హుడ్' తీవ్రంగా నిరాశర్చింది. చాలా రోజులుగా సరైన హిట్ లేని నితిన్.. 'రాబిన్ హుడ్' తో సూపర్ హిట్ కొట్టాలనుకున్నాడు. కానీ ఈ మూవీ ఫ్లాప్ అయ్యింది. దాంతో ఈ సారి ఎలాగైన హిట్ కొట్టి.. మళ్లీ సక్సెస్ ట్రాక్ ఎక్కాలని నితిన్ భావిస్తున్నాడు. మరి ఈ సినిమా అయినా నితిన్ కు కలిసొస్తుందో లేదో చూడాలి.

# కెరీర్ ఈ స్థాయిలో ఉందంటే అదృష్టమే: అవికా గోర్



యంగ్ హీరోయిన్ అవికా గోర్ గురించి పరిచయం అక్కర్లేదు. చిన్నారి పెళ్లికూతురు సిరియల్లో బాలనటిగా ఎంట్రీ- ఇచ్చి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు సంపాదించుకుంది. తర్వాత హీరోయిన్‌గా అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించిన 'ఉయ్యాల జంపాల' చిత్రంతో టాలీవుడ్‌కి పరిచయమైన అవికా గోర్.. అనంతరం వరుస సినిమాలు తీసినప్పటికి, హీరోయిన్‌గా బారీ స్టార్ డమ్ మాత్రం అందుకోలేకపోయింది. అయనప్పటకి ఈ అమ్మడు ఫలితం ఆశించకుండా లైన్ గా సినిమాలు సిరీస్‌లు తీస్తునే ఉంది. అయితే ఇటీవల ఓ అవార్డ్ ఫంగ్షన్‌లో మాట్లాడిన అవికా కాస్త ఎమోషనల్ కామెంట్స్ చేసింది.. 'బాలికా వధు'తో మొదలైన నా కెరీర్ ఈ స్థాయికి ఎదగడం నిజంగా నా అదృష్టం. ప్రేక్షకులు ఈ రోజు నాకు ఈ స్థాయినిచ్చిన ప్రతి ఒక్కరికి నా కృతజ్ఞతలు. అధికారిక శిక్షణ లేదా చిత్ర పరిశ్రమ నేపథ్యం లేకుండానే ఈ స్టైజ్‌లో ఉన్నాను. కనీసం నాకు ఇంటి నుంచి కూడా సరైన మద్ధతు లేదు. అయినా నటిగా ఒక స్థాయికి ఎదిగినందుకు ఆనందంగా ఉంది. మంచి పాత్రలు వచ్చినప్పుడు బాధ్యతగా నటించి విజయం అందుకునేలా చేయడం ఆర్టిస్టు బాధ్యత. టె-లివిజన్ లేదా సినిమా ఏదైనా సరే నేను ఒకే విధంగా పని చేస్తాను. నేను దానిని తేలికగా తీసుకోలేను. ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొని ఒడిదుడుకులను అధిగమించి అనుకున్న స్థాయికి చేరతానని తెలిపింది అవికా.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613